సంపుటి: 1 | సంచిక: 143 | పేజీలు: 6 | వెల: 2/- www.yaadharthavaadhi.in గురువారం, 22 డిసెంబర్ 2022
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

క్రీస్తు బోధనలను అనుసరిస్తే కోపము, ద్వేషము ఉండవు

- క్రీస్తు బోధనలు పాటిస్తే ప్రపంచంలో యుద్ధాలే జరుగవు
- జై భారత్ నినాదానికి ప్రతి ఒక్కరి సహకారం కావాలి : సీఎం కేసీఆర్

హైదరాబాద్ డిసెంబర్ 21 (యదార్థవాది) తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. త్వరలోనే క్రైస్తవ మత పెద్దలతో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. క్రీస్తు బోధనలు ప్రపంచశాంతికి బాటలని.. తూ చా తప్పకుండా పాటిస్తే ఈ ప్రపంచంలో యుద్ధాలే జరగవని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. హింసించిన వారిని సైతం క్షమించే గుణం మహోన్నతమైనదని తెలిపారు. క్రీస్తు బోధనలకు మరింత ప్రచారం జరగాలని, పనుదైక కుటుంబ భావన విశ్వమంతా పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన క్రిస్టమస్ వేడుకలకు సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రపంచ శాంతి దూత ఏసుక్రీస్తు బోధనలు విశ్వమానవత్వానికి దారులు వేస్తాయని సీఎం అన్నారు. క్రీస్తు బోధనలను అనుసరిస్తే కోపము, ద్వేషము ఉండవని చెప్పారు. రాగద్వేషాలకు అతీతంగా మనిషి ఉన్నతమైన సంఘజీవిగా ఎదుగుతాడని చెప్పారు. క్రీస్తు అందించిన బాటలో పయనించి, లక్ష్యాన్ని సాధించగలిగితే మనిషి దేవుడు అవుతాడని అభిప్రాయపడ్డారు.శాస్త్ర సాంకేతిక రంగాలలో మనిషి ప్రగతి సాధిస్తున్న నేపథ్యంలో మరింత కరుణ, దయతో కూడిన మానవీయుడిగా మనిషి ఉన్నతంగా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు. శాంతి సౌభాతృత్వన్ని పంచే క్రీస్తు బోధనలు యథాతథంగా ఎంత గొప్పగా ప్రచారంలోకి వస్తే ఈ ప్రపంచానికి అంత గొప్ప మేలు జరుగుతుందన్నారు."20 ఏళ్ల క్రితం అశాంతి, ఆత్మహత్యలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలంగాణను. జై తెలంగాణ నినాదంతో శాంతియుత

మిగతా 2లో..

కరోనా ఫోర్త్‌వేవ్‌పై కేంద్రం అలర్ట్



ప్రజలు తప్పనిసరి మాస్క్‌లు ధరించాలని ఆదేశం

ఉన్నతస్థాయి అధికారులతో కేంద్రమంత్రి సమీక్ష

ఇక వారానికోసారి సమీక్ష జరపనున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ డిసెంబర్ 21(యదార్థవాది) : కరోనా ఫోర్త్‌వేవ్ హెచ్చరికలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రజలు మాస్క్‌లు ధరించాలని తాజాగా కేంద్రం ఆదేశించింది. దేశంలో కరోనా పరిస్థితిని పర్యవేక్షించేందుకు వారానికొకసారి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. చైనా, జపాన్, అమెరికా సహాపలు దేశాల్లో కేసులు విజృంభిస్తున్న క్రమంలో కేంద్రం పరిస్థితిని సమీక్షించింది. దీంతో మహమ్మారి పరిస్థితులపై అంచనా వేసేందుకు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అధ్యక్షతన బుధవారం ఢల్లీలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్‌తో పాటు ఉన్నతాధికారులు, నిపుణులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మన్‌సుఖ్ మాండవీయ మాట్లాడుతూ కరోనా ఇంకా ముగిసిపోలేదని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిఘాను మరింత పటిష్టం చేయాలని సంబంధిత వర్గాలను ఆదేశించానని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, తగిన పరీక్షలు నిర్వహిస్తున్నామని కరోనా టాస్క్‌ఫోర్స్‌కు నేతృత్వం వహిస్తున్న నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. పాల్ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని ప్రజలకు సూచించారు. అంతర్జాతీయ ప్రయాణానికి సంబంధించిన మార్గదర్శకాల్లో ఎలాంటి మార్పు లేదని అన్నారు. ఈ సమీక్షా సమావేశం ముఖ్యంగా ఆరు కీలక అంశాలపై జరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ, దేశీయ విమానాశ్రయాల్లో కేసులను నిరోధించే వ్యూహం, విదేశాల నుంచి ప్రయాణించే ప్రయాణీకుల కోసం మార్గదర్శకాలు రూపొందించడం, కరోనా కొత్త వేరియంట్ పై నిపుణులతో సంప్రదింపులు జరడం వంటివి ఇందులో ఉన్నాయి. రాబోయే కొత్త సంవత్సర వేడుకలకు సంబంధించిన ప్రోటోకాల్‌పై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. పొరుగు దేశం చైనాతో పాటు ప్రపంచ దేశాల్లో మళ్లీ కరోనా వైరస్ కేసులు ఒక్కసారిగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం. రద్దీ ప్రదేశాల్లో ప్రజలు మాస్కులు ధరించాలని సూచించింది. ఇకపై దేశంలో కరోనా పరిస్థితులపై చర్చించి చర్యలు తీసుకొనేందుకు ఈ

మిగతా 2లో..

జోడోయాత్రలో...

నిబంధనలు పాటించాలి

రాహుల్ గాంధీకి కేంద్రమంత్రి లేఖ

న్యూఢిల్లీ డిసెంబర్ 21 (యదార్థవాది): కరోనా వైరస్ వ్యాప్తి గత కొన్ని రోజులుగా మన దేశంలో అదుపులోనే ఉంది. ఇదే సమయంలో చైనా తదితర దేశాల్లో మరోసారి విజృంభిస్తోంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా మరోసారి కరోనా పడగవిప్పే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' ద్వారా మన దేశంలోనూ మరోసారి కొవిడ్ పంజా విసురుతుందన్న అనుమానాలూ

మిగతా 2లో..

చదువుతోనే.. కుటుంబాల వృద్ధి

- డిజిటల్ విప్లవానికి శ్రీకారం
- చదువులో సమానత్వమే లక్ష్యంగా ట్యాబ్‌ల పంపిణీ
- ఇంగ్లీష్ మీడియంను అడ్డుకుంటున్నారని మండిపాటు
- యదవల్లి జడ్పీ పాఠశాలలో ప్రారంభించిన సిఎం జగన్

బాపట్ల డిసెంబర్ 21 (యదార్థవాది) ఆంధ్రప్రదేశ్‌లో విద్యా విప్లవం మొదలైంది. చదువులు అంటే ప్రభుత్వానికి ఖర్చు కాదు. అదో గురుతర బాధ్యత అని జగన్ సర్కార్ ప్రకటించింది. పిల్లలను చదువే గొప్ప ఆస్తిగా భావించి నాణ్యమైన చదువులు అందించే పాఠశాలలను సరికొత్తగా రూపుదిద్దుతోంది. ఇది భావితరాల ఉజ్వల భవితకు బాటలుగా భావిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టిన రోజునాడే విద్యార్థుల బంగారు భవితకు పునాదులు వేసే ఓ సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లిలోని జెడ్పీ పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీని సిఎం జగన్ ప్రారంభించారు. చదువుతోనే విద్యార్థుల తలరాత మారుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. చదువులో సమానత్వం ఉంటే ప్రతి కుటుంబం అభివృద్ధిని అందుకోగలదని ఆకాంక్షించారు. ఇంగ్లీష్ వద్దని కోర్టులకు వెళ్లే దౌర్భాగ్య పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయని ధ్వజమెత్తారు. పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ విద్యఅందకూడదనే పెత్తందారీ భావజాలం చూసి బాధ వేసిందన్నారు. అందుకే ఆ పెత్తందారీ భావాలను బద్దలు కొడుతూ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సీఎం జగన్ స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 8 వ తరగతి చదువుతున్న 4,59,564 మంది విద్యార్థులకు, 59,176 టీచర్లకు మొత్తంగా 5,18,740 ట్యాబ్ల పంపిణీని సీఎం జగన్ ప్రారంభించారు. బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ తో అందించనున్న ఈ ట్యాబ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,466 కోట్ల ఖర్చు చేసింది. 2019 నుంచి పాఠశాల విద్యా వ్యవస్థలో ప్రవేశపెట్టిన సంస్కరణల హోస్ట్‌లో

మిగతా 2లో..

ట్రీట్‌మెంట్ చేసుకున్నాక

కేటీఆర్ సవాల్

- ఎప్పుడో చేసిన ఆరోపణలకు ఇప్పుడా జవాబు
- డ్రగ్స్ కేసు దర్యాప్తును ఆపేసిందెవరు?
- సిట్ నివేదికను బయటపెట్టాలని డిమాండ్
- కెటిఆర్ సవాళ్లపై మండిపడ్డ బండి

హైదరాబాద్ డిసెంబర్ 21 (యదార్థవాది) మంత్రి కేటీఆర్ విమర్శలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. డ్రగ్స్ పై తాను సవాల్ చేసినప్పుడు స్పందించకుండా,ఇప్పుడా మాట్లాడేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాలకు వెళ్లి కేటీఆర్ ట్రీట్మెంట్ చేయించుకుని వచ్చి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆరోపించారు. డ్రగ్స్ కేసుపై దర్యాప్తు చేయకుండా ప్రభుత్వం

మిగతా 2లో..

మాట జారకు రాజగోపాల్ : కవిత

- అబద్ధాలు ఎన్నిసార్లు చెప్పినా నిజం కావు
- ఛార్జిషీట్‌లో పేరుపై కవిత ట్వీట్

హైద రాబాదు, డిసెంబర్ 21 (యదార్థవాది) : ఎన్నిసార్లు తనపేరు ప్రస్తావించినా అబద్ధం నిజంకాబోదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బిజెపి నేత కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై ఎంఎల్‌సి కవిత స్పందించారు. ఛార్జిషీట్‌లో తన పేరు 28 సార్లు రాసినా, 28 వేల సార్లు రాసినా అబద్ధం నిజం కాబోదని కవిత ట్వీట్ చేశారు. ఢల్లీ మద్యం

మిగతా 2లో..

నేను తెలుగువారి ఆత్మ బంధువును

- అధికారం కాదు... మీ అభిమానం కావాలి
- ఖమ్మం బహిరంగ సభలో చంద్రబాబు

ఖమ్మం డిసెంబర్ 21 (యదార్థవాది) ఖమ్మంలో టీడీపీ శంఖారావం సభకు హాజరైన టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని సంతోషం వ్యక్తపరిచారు. టీడీపీ సభకు ప్రజలందరూ స్వచ్ఛందంగా వచ్చారని వెల్లడించారు. టీడీపీ జెండా పట్టుకుని పార్టీ రుణం తీర్చుకుంటామని యువత ముందుకు వచ్చారని తెలిపారు. టీడీపీ 40 ఏళ్లు పూర్తి చేసుకుని, భవిష్యత్తుకు నాంది పలకబోతోందని వివరించారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. నందమూరి తారకరామారావు ఒక వ్యక్తి కాదు శక్తి అని కీర్తించారు. చిరకాలం తెలుగువారి

మిగతా 2లో..

తెలంగాణ కాంగ్రెస్‌లో ఆపరేషన్ దిగ్విజయ్ షురూ

దిగ్విజయ్ రాకతో అన్నీ సర్దుకుంటాయి : మల్లు

హైదరాబాద్,డిసెంబర్21 (యదార్థవాది) తెలంగాణ కాంగ్రెస్ లో గ్రూపుల మధ్య విభేదాలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ నేత దిగ్విజయ సింగ్ హైదరాబాద్ చేరుకున్నారు. ఆయన వచ్చి రాగానే కాంగ్రెస్ లో సీనియర్ అసమ్మతి నేతలతో చర్చలను ప్రారంభించారు. తొలుత కాంగ్రెస్ ఎంపీ కోమటి రెడ్డి తో సమావేశమై పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్‌లో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకుంటామని అన్నారు. గతంలో ఇలాంటి సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు. దిగ్విజయ్

మిగతా 2లో..

రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. అంతకముందు వేడుకలకు హాజరైన అనాధ పిల్లలకు సీఎం కేసీఆర్ బహుమతులు అందించారు. వారిని ఆప్యాయంగా పలకరించి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేదికపైన విద్యుద్దీపాలతో అలంకరించిన క్రిస్మస్ ట్రీ ని వెలిగించారు. క్రిస్మస్ కేక్ కట్టింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రిస్టియన్ మత పెద్దలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం అనంతరం క్రిస్మస్ విందులో సీఎం కేసిఆర్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కేసీఆర్ తోపాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి తో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాట జారకు రాజగోపాల్ : కవిత

మొదటిపేజీ తరువాయి..
కేసులో తాజాగా కవిత పేరును ఛార్జ్‌షీట్‌లో ఇడి చేర్చింది. నిజం నిలకడ మీద తేలుతుందని' ట్రూత్ విల్ ప్రివెయిల్' అనే యాష్ ట్యాగ్‌ను ఆమె జత చేశారు. మాట జారకు రాజగోపాల్ అన్న ఎన్నిసార్లు చెప్పినా అబద్ధం ఎప్పుడు నిజం కాదన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మాణికం ఠాగూర్ చేసిన విమర్శలపై కవిత ఘాటుగా స్పందించారు. తనపై వచ్చిన నిందలన్నీ బోగస్ అని, తప్పు అని ఆమె ట్విట్టర్‌లో వివరించారు. రైతుల వ్యతిరేక విధానాలు, పెట్టుబడిదారుల అనుకూల విధానాలను తన అధినేత సిఎం కెసిఆర్ లేవనెత్తడంతో తమపై రాజకీయ కక్ష వేధింపులకు బిజెపి పాల్పడుతోందన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ లో.. ఆపరేషన్ దిగ్విజయ్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..
రాకతో సమస్యలు సర్దుకుంటాయన్నారు. ఇకపోతే నేతలను సమన్వయపర్చడానికే కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారని మల్లు రవి స్పష్టం చేశారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి వర్గం పార్టీ కమిటీకి రాజీనామా చేసిందని చెప్పారు. దిగ్విజయ్ పార్టీ నేతలతో మాట్లాడాక.. అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తనకు వందశాతం నమ్మకముందని మల్లు రవి విశ్వాసం వ్యక్తం చేశారు. దిగ్విజయ్ సింగ్ వచ్చిన తర్వాత సీనియర్ నాయకులతో, ఆ తర్వాత రేవంత్ రెడ్డితో మాట్లాడతారని చెప్పారు. వీటితో పాటు వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీని ఓడిరచాలనే లక్ష్యంతో పనిచేయడంపై మాట్లాడతారని తాము అనుకుంటున్నట్టు మల్లు రవి తెలిపారు. ఏ సమస్యా లేకుండా అందరూ కలిసి ఉండాలని, అందర్నీ సమన్వయపర్చడానికే ఆయన వస్తున్నారని చెప్పారు. ఇలా చాలా సార్లు కాంగ్రెస్ లో వచ్చిన సమస్యలపై మాట్లాడుకున్న సందర్భాలున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఒక కేసుపై కోర్టులో వాదనలు జరుగుతున్నపుడు బయట ఎవరూ దానిపై వ్యాఖ్యలు చేయకూడదని, అలాగే దిగ్విజయ్ సింగ్ ఎలాగూ ఇక్కడికి వస్తున్నారు.. కాబట్టి మళ్లీ ఆయన ఏం మాట్లాడుతారు.. సమస్య ఏంటీ అన్న దానిపై మాట్లాడడం మంచిది కాదని మల్లు రవి అన్నారు. ఇప్పుడున్న సీనియర్ కాంగ్రెస్ నేతలంతా సేవ్ కాంగ్రెస్ అంటున్నారు కాబట్టే హై కమాండ్ దీనిపై చర్చించాలను కుంటోందని, సేవ్ బీజేపీ అనేది వాళ్ల నినాదం అయితే వాళ్లు వచ్చేవాళ్లు కాదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ఈ రోజు సాయంత్రం దిగ్విజయ్ సింగ్ హైదరాబాద్ కు రానున్నారు. పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను గాడిన పెట్టే పనిలో భాగంగానే ఆయన రేపు పార్టీ నేతలతో సమావేశం కానున్నారు.

ట్రీట్‌మెంట్ చేసుకున్నాక... కేటీఆర్ సవాల్

మొదటిపేజీ తరువాయి..
ఎందుకు ఆపేసిందో సమాధానం చెప్పాలని..దీని వెనక ఎవరున్నారని ప్రశ్నించారు. దమ్ముంటే సిట్ నివేదికను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఏం తప్పులేకుంటే డ్రగ్స్ కేసును ఎందుకు ఆపేశారని నిలదీశారు. సీఎం కేసీఆర్ కుటుంబానికి నరనరాన అహంకారం ఉందని బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ నేతల భాష చూసి జనం నవ్వుకుంటున్నారని చెప్పారు. వేములవాడ, ధర్మపురికి ఇస్తామన్న డబ్బులు ఏమయ్యాయని ప్రశ్నించారు. తీగల గుట్టపల్లి ఆర్వోబీ నిర్లక్ష్యానికి కారణం ఎవరని ప్రశ్నించారు. గంగాధరకు ఆర్వోబీ మంజూరయ్యిందని, దీని పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. హైదరాబాద్, బెంగళూరు డ్రగ్స్ కేసుల్లో తాను ఎవరి పేరు చెప్పలేదన్నారు. కావాలనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను తంబాకు తింటున్నట్లు కేటీఆర్ ఆరోపణలు చేసినప్పుడు ఆయన సంస్కారం ఏమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు ఇష్టమొచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారని,ఇది సరైన పద్ధతి కాదన్నారు.

కంటి వెలుగుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

జనవరి 18 నుండి కంటి వెలుగు ప్రారంభం
కంటి వెలుగుకు వచ్చేవారు ఆధార్ కార్డులు తీసుకురావాలి
జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

వనపర్తి డిసెంబర్21 (యదార్థవాది) : జనవరి 18న నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి సమావేశ మందిరంలో కంటి వెలుగు తెలంగాణ క్రీడా ప్రాంగణం, తెలంగాణకు హరితహారం, మున్సిపల్ టాక్స్, స్వచ్ఛత సర్వేక్షన్, బడ్జెట్ తయారీ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 18 నుండి ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమానికి అధికారుల సిద్ధంగా ఉండాలని జిల్లాలోని ఎంపిక చేసిన కేంద్రాలలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.28 టీంలు పర్యవేక్షిస్తాయని ప్రతి టీంకు మెడికల్ ఆఫీసర్ అధికారిగా ఉంటూ పర్యవేక్షిస్తారని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చేవారు ఆధార్ కార్డులు తీసుకురావాలని తెలిపారు. కంటి వెలుగు నిర్వహించే క్యాంపులలో తాగునీరు, టాయిలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణానికి ఏర్పాటు చేయని వారు అప్రూవల్ తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, డిఎంహెచ్వో రవిశంకర్, పెబ్బేరు, కొత్తకోట, అమరచింత, ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

మోదీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ట్విట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు. ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు పొందాలని కోరుకుంటున్నాను. అంటూ ప్రధాని మోదీ చోట్ల ప్రత్యేక రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. వృద్ధులకు, రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్నారు. ఇక సోషల్ మీడియా వేదికగాను ప్రముఖులంతా జగన్ కు శుభాకాంక్షలు చెబుతున్నారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, సినిమా తారలు తదితర రంగాలకు చెందిన ప్రముఖులు సీఎంకు విషెస్ తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు ట్విట్టర్ వేదికగా సీఎం జగన్ కు రారోగ్యాలు ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాను' అని ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. బాపట్ల జిల్లాలో ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కారు మూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో 175/175 జగనన్న పేరుతో వరి పొలంలో పంటను కోయించి అభిమానాన్ని చాటుకు మంది విద్యార్థులకు ఆల్‌ఇన్‌వ న్ పుస్తకాలను పంపిణీ చేశారు. హ్యాపీ బర్త్‌డే సీఎం సార్ అంటూ కేరింతల మధ్య ర్యాలీ నిర్వహించారు స్టూడెంట్స్. పులివెందులలో కడప ఎంపి అవినాష్ రెడ్డి సీఎం జగన్ పై రూపొందించిన పాటను ప్రారంభించారు. మంత్రివిడదల రజని కేక్ కట్ చేయించారు. తల్లి విజయమ్మతో పాటు కుటుంబ సభ్యులు ఆశీర్వదించారు.

నేను తెలుగువారి ఆత్మ బంధువును

మొదటిపేజీ తరువాయి..
గుండెల్లో ఉండే ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పిన నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఆహార భద్రతకు బీజం వేసింది ఎన్టీఆరేనని తెలిపారు. పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దుతో ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం అందించారని చంద్రబాబు వివరించారు. మండల వ్యవస్థ, సింగిల్ విండో విధానం అమలు చేశారని, పేదలకు పక్కా భవనాలు నిర్మించి ఇచ్చారని తెలిపారు. తాను కోరుకున్నది అధికారం కాదని, ప్రజల అభిమానం అని వెల్లడించారు. ఎన్నికలు, ఓట్ల కోసం ఎప్పుడూ పనిచేయలేదని స్పష్టం చేశారు. మీ ఆత్మబంధువుగా ఉండాలని నేను కోరుకుంటున్నా అని ఉద్ఘాటించారు. వయసులో పెద్దవాడినైనా యువత కంటే ముందు చూపుతో ఆలోచిస్తానని చెప్పారు. ఐటీ రంగం ప్రాధాన్యతను 25 ఏళ్ల క్రితమే గుర్తించానని చంద్రబాబు వెల్లడించారు. యువత కోసం ఐటీ రంగాన్ని ప్రోత్సహించానని తెలిపారు. హైదరాబాద్ ఇప్పుడీస్థాయిలో ఉందంటే అందుకు కారణం ఎవరు? అంటూ సభికులను అడిగారు. ఓ దశలో మైక్రోసాఫ్ట్ రంగప్రవేశం చేసింది. బిల్ గేట్స్ ఇంటర్నెట్ విప్లవం తీసుకువచ్చాడు. ఆ సమయంలో నేను బిల్ గేట్స్ ను కలుద్దామని అనుకున్నా. మైక్రోసాఫ్ట్ గనుక హైదరాబాదుకు వస్తే, ఇతర కంపెనీలు వస్తాయని అనుకున్నా. కానీ బిల్ గేట్స్ అపాయింట్ మెంట్ ఇవ్వలేదు. కేవలం కొన్ని నిమిషాలు సమయం ఇమ్మని పదేపదే అడిగాను. దాంతో అపాయింట్ మెంట్ ఇచ్చారు. అయితే బిల్ గేట్స్ ఒకమాట అన్నాడు. నేను మందు పార్టీ (కాక్ టెయిల్ పార్టీ) ఇస్తున్నాను. వచ్చేట్టయితే రండి అని పిలిచాడు. నేనప్పుడు ఒకటే మాట చెప్పాను, ఆ పార్టీకి నేను గనుక వస్తే నన్ను తాగుబోతుల క్లబ్ లో చేర్చేస్తారు. ఎవరూ ఓట్లేయరు అని ఆయనకు ముందే చెప్పేశాను. బిల్ గేట్స్ 10 నిమిషాలు అపాయింట్ మెంట్ ఇస్తే, భారతీయుల మేధాశక్తి ఎలాంటిదో ఆయనకు వివరించాను. మనవాళ్ల ఐటీ శక్తి సామర్థ్యాలను ఆయన అంగీకరించారు. ఇప్పుడు నేను అదే చెబుతున్నా, డిజిటల్ సత్తాలో మనతో పోటీ పడేవాళ్లు ఎవరైనా ఉన్నారా అని అడుగుతున్నా, 25 ఏళ్ల కిందట కూడా నేనే ఇదే చెప్పాను అంటూ చంద్రబాబు ప్రసంగించారు.

చదువుతోనే కుటుంబాల వృద్ధి

మొదటిపేజీ తరువాయి..
భాగంగా ట్యాబ్‌లు పంపిణీ చేయాలనే ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టామని ఈ సందర్భంగా సిఎం అన్నారు. సమాజంలో ఉన్న అంతరాలు తొలగాలని, పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ విద్య అందకూడదనే పెత్తందారీ భావజాలం చూసి బాధ వేసింది అన్నారు. పేద, మధ్యతరగతి పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువులు అందకుండా కోర్టులకు వెళ్లి అడ్డుకునే దౌర్భాగ్య పరిస్థితుల్ని చూశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు స్థూల నమోదు నిష్పత్తి పెంచడానికి, అమ్మ ఒడి పథకం ద్వారా ప్రతి విద్యార్థి తల్లికి ఏడాదికి రూ. 15 వేల ఆర్థిక సాయం తోడ్పడుతోంది అన్నారు సీఎం జగన్. అమ్మఒడి పథకం ద్వారా 45 లక్షల మంది తల్లులకు ప్రయోజనం చేకూరగా అమ్మఒడి పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 19,617.6 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన చదువులు అందించేలా వరల్డ్ క్లాస్ విద్యా బోధన అందించేలా రూ. 3,669 కోట్లను స్కూళ్లలో మౌలిక వసతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. 'మన బడి నాడు'నేడు' కార్యక్రమం మొదటి దశ కింద 15,715 పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన పూర్తయ్యిందన్నారు. మరో ఎనిమిది వేల కోట్లతో 22,344 పాఠశాలల్లో పనులు చేపట్టామన్నారు. మొత్తం మన బడి నాడు నేడు పథకం కింద ప్రభుత్వం రూ. 1,237.95 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద నాణ్యమైన ఆహారం అందిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న గోరుముద్ద' పథకం కింద మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలు చేస్తోంది. మెనూలో భాగంగా వారానికి ఐదు గుడ్లు, మూడు చిక్కిలు విద్యార్థులకు అందిస్తున్నారు. డైలీ అలవెన్స్ కంటే అధిక పోషక విలువలు కలిగిన దాదాపు 15 రకాల వస్తువులను అందించడం కోసం ఏడాదికి రూ. 1,800 కోట్లు ఖర్చు చేస్తోంది. విద్యా కానుక పథకం కింద ప్రభుత్వం విద్యార్థులకు కిట్లు అందజేస్తోంది. ఒక్కో కిట్‌లో స్కూల్ బ్యాగ్, మూడు జతల యూనిఫాం ఒక జత షూ, స్టిచింగ్ ఛార్జ్, బెల్ట్, రెండు జతల సాక్స్, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ ఉన్నాయి. ప్రతి సంవత్సరం 45 లక్షల మంది విద్యార్థులకు కిట్ల కోసం రూ.2,323.99 కోట్లు ఖర్చు చేశారు. 2020`21 విద్యా సంవత్సరం నుంచి పాఠశాల విద్యా విధానంలో అనేక సంస్కరణలను అమలు చేసింది జగన్ సర్కార్. ఒకటి నుంచి 8 వ తరగతి వరకు ఉన్న పాఠ్య పుస్తకాలు భవిష్యత్తులో విద్యార్థులను ఇంగ్లీష్ మీడియంలోకి పూర్తి స్థాయిలో తెచ్చేలా ద్విభాషాపరంగా రూపొందించింది. 2024`25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షకు హాజరవుతు న్నందున విద్యార్థులందరికీ, ముఖ్యంగా ప్రస్తుతం 8వ తరగతిలో ఉన్న వారికి స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పిస్తోంది. 8వ తరగతి నుంచి ఔఅఖఇ సిలబస్ తో రూపొందించిన పాఠ్య పుస్తకాలను ఈ విద్యా సంవత్సరం నుంచి తెలుగు కంటెంట్‌తో అందిస్తున్నారు. అలాగే జాతీయ విద్యా విధానం సిఫార్సుల ప్రకారం 3వ తరగతి నుంచి అన్ని తరగతులకు అర్హత కలిగిన స్జబెక్ట్ ఉపాధ్యాయులను అందించడానికి పరిపాలనా సంస్కరణ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలలను 5:3:3:4 నమూనాలో ఆరు రకాలుగా వర్గీకరించారు. పాఠశాల విద్యా శాఖ పరిధిలోని ఉపాధ్యాయుల పనితీరు గ్రేడింగ్ ఇండెక్స్ విద్యా రంగంలో పరివర్తనాత్మక మార్పును తేనుంది ప్రభుత్వం. దీని కోసం రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహించే కామన్ గ్రేడింగ్ సిస్టమ్ అమలు నాణ్యతను మరింత పెంచనుంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో 2017`18లో ఆంధ్రప్రదేశ్ మొత్తం స్కోరు 728. 2020`21లో 902 స్కోరు సాధించి దేశంలోనే 7వ స్థానంలో నిలిచింది. ఇప్పుడు ట్యాబ్‌లను కూడా పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి బొత్స తదితరులు పాల్గొన్నారు.

జోడోయాత్రలో నిబంధనలు పాటించాలి

మొదటిపేజీ తరువాయి..
వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో భారత్ జోడో యాత్ర కారణంగా తమ రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తి చెందే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తూ రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు ఎంపీలు డిసెంబర్ 20వ తేదీన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు లేఖ రాశారు. ఇటీవల యాత్రలో పాల్గొన్న హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ కరోనా బారిన పడినట్లు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. యాత్రలో కొవిడ్ నిబంధనలు పాటించేలా చూడాలని, మాస్కులు, శానిటైజర్లు ఉపయోగించాలని, వ్యాక్సిన్ వేసుకున్నవారినే యాత్రకు అనుమతించాలని కోరారు. ఈ లేఖపై స్పందించిన కేంద్ర మంత్రి.. రాహుల్ గాంధీకి లేఖ రాశారు. జోడో యాత్రలో కొవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో దేశ ప్రయోజనాల దృష్ట్యా యాత్రను కొంతకాలం పాటు వాయిదా వేసుకోవాలని కోరారు. కాగా, రాహుల్ జోడో యాత్ర బుధవారం రాజస్థాన్ నుంచి హరియాణాకు చేరుకుంది. దేశంలో కరోనా వైరస్ మళ్లీ విజృంభించనున్నట్లు ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో తన భారత్ జోడో యాత్రను నిలిపివేసే విషయాన్ని పరిశీలించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మాన్‌సుఖ్ మాండవీయ రాహుల్ గాంధీకి, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌కు ఈ మేరకు ఒక లేఖ రాశారు. రాజసథాన్‌కు చెందిన ముగ్గురు బిజెపి ఎంపీలు కొవిడ్ తిరిగి విజృంభించనున్నట్లు వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో రాహుల్ యాతరపై ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. రాహుల్ యాత్రలో పాల్గొనేవారు తప్పనిసరిగా మాస్కులు ధరించడం, వ్యాక్సినేషన్ తీసుకున్న వారినే యాత్రలో అనుమతించడం తదితర కొవిడ్ నిబంధనలు పాటించేలా చూడాలని ఆ ఎంపీలు కేంద్రాన్ని కోరారు. రాహుల్ యాత్ర బుధవారం హర్యానాలోకి ప్రవేశించింది. రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు ఎంపీల అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకుని రాహుల్ చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కోరారు.

గుజరాత్ ఫలితాలే తెలంగాణలో రిపీట్

బిజెపి నేత ఎండెల ధీమా

నిజామాబాద్,డిసెంబర్20 (యదార్థవాది) : గుజరాత్‌లో భాజపా ఘన విజయం కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిందని భాజపా జిల్లా నాయకుడు ఎండెల లక్ష్మీనారాయణ అన్నారు.అయినా కాంగ్రెస్ తన బింకాన్ని వదులులకోకుండా విపరీత వ్యాఖ్యానాలు చేస్తోందని మండిపడ్డారు. గుజరాత్ ఫలితాలు రాహుల్‌కు మింగుడు పడడం లేదన్నారు. కుట్రపూరిత ప్రచారాల వల్లనే అక్కడ సీట్లు తగ్గాయని రాహుల్ గుర్తుంచుకోవాలని అన్నారు. కుటుంబ పాలనను ప్రజలు అంగీకరించడం లేదన్న విషయాన్ని ఎన్నికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. దశాబ్దాలుగా దేశాన్ని దోచుకుతింటున్న కాంగ్రెస్ నాయకులకు ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయాలు రుచించడంలేదన్నారు. ఎన్నికల ప్రచారంలో రాజకీయ దిగజారుడుతనంతోనే ప్రధాని నరేంద్రమోదీని అవహేళన చేసేలా, వ్యక్తిగతంగా కాంగ్రెస్ నాయకులు విమర్శించారని, చివరికి ప్రజలు ఆ పార్టీ నేతలకు తగిన గుణపాఠం చెప్పారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా భాజపా విజయఢంకా మోగించడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీకి ధరావతు గల్లంతవుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కూడా బిజెపి విజయం సాధిస్తుందన్నారు. 2023 ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త పట్టుదలతో పనిచేయాలని అన్నారు. తెలంగాణలో కూడా బిజెపి పాగా వేయడానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై భాజపా పోరాటం చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా పోరాటాలని చేపట్టాలని సూచించారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.

కరోనా ఫోర్త్‌వేవ్‌పై కేంద్రం అలర్ట్

మొదటిపేజీ తరువాయి..
ఉన్నతస్థాయి కమిటీ భేటీ ప్రతివారం నిర్వహించాలని నిర్ణయించారు. ప్రపంచ దేశాల్లో పాజిటివ్ కేసులు పెరుగుతుండటంతో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, పర్యవేక్షణ మరింత కట్టుదిట్టం చేయాలని కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఆదేశించారు. కరోనా ముప్పు ఇంకా తొలగిపోలేదు. అప్రమత్తంగా ఉండాలి.పర్యవేక్షణ మరింత పటిష్టం చేయాలని అధికారుల్ని ఆదేశించాం.. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం అని సమావేశం అనంతరం మాండవీయ ట్వీట్ చేశారు. దేశంలో 28 శాతం మంది మాత్రమే బూస్టర్ డోస్ వేసుకున్నారని, వయోవృద్ధులు బూస్టర్ డోస్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. భారత్ జోడో యాత్రలో పాల్గొన్న చాలా మంది కాంగ్రెస్ నేతలకు కరోనా పాజిటివ్ వచ్చినట్టు ముగ్గురు రాజస్థాన్ ఎంపీలు తనకు లేఖ రాశారని కేంద్ర మంత్రి అన్నారు. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రికి కోవిడ్ సోకిందని మన్సుఖ్ మాండవీయ తెలిపారు. కేంద్ర ఆరోగ్య మంత్రి అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్, జాతీయ టీకా సాంకేతిక సలహా బృందం చైర్మన్ ఎన్‌ఎల్ ఆరోరా, ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్, ఆరోగ్యశాఖ ఇతర ఉన్నతాధికారులు, ఆరోగ్య, ఆయుష్, ఔషధ, బయోటెక్నాలజీ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఇంటా బయటా రద్దీ ప్రదేశాల్లో ప్రజలు మాస్కులు ధరించాలని నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ విజ్ఞప్తి చేశారు. వృద్ధులు లేదా అనారోగ్య సమస్యలున్నవారు సహా అందరూ మాస్కులు ధరించడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

ధృవీకరణ కోసం కౌలురైతుల అవస్థలు

ధాన్యం కొనుగోళ్లలో ఏటా తిప్పలు

ఏలూరు,డిసెంబర్21 (యదార్థవాది) : కౌలు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కౌలురైతుల సంఘం నాయకులు కోరారు. ధ్రువీకరణకు అసలు రైతులు సహకరించక పోవడంతో విధిలేని పరిస్థితిలో వీరు దళారీలను ఆశ్రయిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది ధాన్యం నమూనాలు సేకరించేందుకు కూడా రావడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పంటలు సాగుచేస్తున్న వారిలో 80 శాతం మంది కౌలు రైతులు ఉన్నారు. ప్రస్తుతం ధాన్యాన్ని అమ్ముకునేందుకు పలువురు రైతులు కొనుగోలు కేంద్రాలను ఆశ్రయిస్తున్నా లాభం లేకపోతోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలంటే కౌలు రైతు ధ్రువపత్రం అందజేయాల్సి ఉంది. అందుకు పాసుపుస్తకం నకలు ఇచ్చేందుకు అసలు రైతు సహకరించడం లేదు. ఈ నిబంధనతో ధాన్యం కొనుగోలుకు ఈ కేంద్రాలనిర్వాహకులు చేతులెత్తేస్తున్నారు. దీని ఫలితంగా రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులు పొలంలోనే తూకం వేసి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనంలో తీసుకెళ్తుండడంతో రైతులు కూడా వారి వైపే మొగ్గుచూపుతున్నారు. జిల్లాలో రైతులు పండిరచిన ధాన్యానికి కనీస మద్దతు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యం క్షేత్ర స్థాయిలో సమస్యలతో నీరుగారి పోతోంది. ఆరుగాలం శ్రమించి పండిరచిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోలేక అన్నదాతలు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా పలు చోట్ల అవి మొక్కుబడిగా మారాయి. మిల్లర్ల అందజేసే వివరాల నమోదుకే ఈ కేంద్రాల సిబ్బంది పరిమితవుతున్నారు. అయితే కౌలు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ధ్రువపత్రం ఇస్తే సరిపోతుంది. ఈ విషయంపై మరో దఫా స్పష్టమైన సూచనలు చేస్తామన్నారు.

ఘనంగా స్పోర్ట్స్ డే ఉత్సవాలు

అల్వాల్ డిసెంబర్ 21 (యదార్థవాది) ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం స్పోర్ట్స్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బాలికలు వివిధ రకాల ప్రదర్శనలు, విన్యాసాలతో అలరించారు. వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అల్వాల్ మహిళ ఎస్ఐ అంబిక, డీవో విజయ కుమారి, హెచ్ఎం సంధ్యా రాణి, కోటేశ్వరరావు ,వినోద్, భారతి ఫౌండేషన్ అధిపతి శ్రీనివాస్, శ్రీరామ్, ఆంజనేయు లు తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్, డిసెంబర్ 21 (యదార్థవాది) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తుందని ఎమ్మెల్యే దా.. మెతుకు ఆనంద్ వెల్లడించారు. మోమిన్ పేట్ గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ఎమ్మెల్యే దా.మెతుకు ఆనంద్ తో పాటు డాక్టర్ బెజలీల్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దా.మెతుకు ఆనంద్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా పరిధిలోని మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసికెళ్ళడంతో ఆస్పత్రికి నూతన భవనం నిర్మించడానికి రూ.కోటి 56 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇది సంతోషకరమైన విషయమని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అనారోగ్య సమస్యలు ఏర్పడితే నగర ఆసుపత్రులకు వెళ్లకుండా, ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులలోనే మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం అత్యధిక నిధులను సమకూరుస్తుందని వివరించారు. ఏ ప్రభుత్వంలో కానీ అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరుగుతుందని పేర్కొన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆసుపత్రి ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు

తిరుపతి, డిసెంబర్ 21 (యదార్థవాది) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం తిరుపతి నగరంలో ఘనంగా నిర్వహించారు. పలు ప్రధాన కూడల్లలో ఆసుపత్రి ప్రాంగణాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైయస్సార్ వీరాభిమాని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు బొమ్మగుంట రవి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలను స్థానిక రామచంద్ర పుష్కరిణి ఎదుట ఘనంగా నిర్వహించారు. భారీ స్థాయిలో బాణ సంచాలు పేల్చి జగన్ను జేజేలు పలికారు.ఈ సందర్భంగా బొమ్మగుంట రవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని కోరే జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ప్రజలు ఆయనకు ఎల్లవేళలా అండగా నిలవాలని కోరారు ఈ సందర్భంగా 35 కేజీల కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. 90 కేజీల స్వీట్ ను వార్డుల్లో ఇంటింటికి పంచారు పేదలకు చికెన్ బిర్యానీని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అబ్బు, చంగల్ రాయులు, సోము ,కృష్ణమూర్తి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు స్వెటర్లు పంపిణీ

తిరుపతి, డిసెంబర్ 21 (యదార్థవాది) : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగ రాష్ట్రీయ సేవా సమితి ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు స్వెటర్లు పంపిణీ చేశారు. స్థానిక ఆంజనేయపురం వద్ద ఉన్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల వసతి గృహంలో జరిగిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ప్రతి ఏడాది సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ ఏడాది మానసిక వికలాంగులకు శీతాకాలం సందర్భంగా స్వెటర్లు పంపిణీ చేసామన్నారు.ఈ కార్యక్రమంలో కొరముట్ల రమణ వైఎస్ఆర్సిపి నాయకురాలు లక్ష్మీనారాయణమ్మ, సుధాకర్ రాజు, జనార్దన్ రాజు, జనార్దన్ రాజు, మల్లికార్జున, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కిట్లు పంపిణీ..

నాగారం, డిసెంబర్ 21 (యదార్థవాది) : నాగారం మున్సిపల్ పరిధిలోని స్థానిక స్టార్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం క్రిస్మస్ కిట్టు పంపిణీకి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 400 క్రిస్మస్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్స్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాయక్ మాట్లాడుతూ... క్రిస్టియన్ సోదరి సోదరులకు ప్రతియేటా క్రిస్మస్ పండగ సందర్భంగా పేదవారికి బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందని అంతేకాకుండా పవిత్ర రంజాన్ పండగకు ముస్లిం మైనారిటీలకు, దసరా పండుగకు రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో ఉన్నపేదవారికి అన్ని విధాలుగా తెలంగాణ ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తున్నదన్నారు. దేశంలో భాషలు వేరైనా దేవుళ్ళు ఒకటేనని బైబిల్ ఖురాన్ భగవద్గీత దేనిలోనైన దేవుళ్ళు ఒకటే అని రాసి ఉందని అన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందేలా ప్రతిఒక్కరు చూడాలని ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్, అన్నారు. అనంతరం క్రిస్టియన్ సోదరులతో కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్మస్ సంబరాలు జరిపారు. కార్యక్రమంలో ఎంపిపి మాధవి నవీన్ రావు, సర్పంచ్ యాదగిరి రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఏనిఆకుల శ్రీనివాస్, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల బాధలు వైసీపీ ప్రభుత్వానికి పట్టవా..?

బండారుపల్లి సత్యనారాయణ

నాదెండ్ల, డిసెంబర్ 21 (యదార్థవాది) : మండలంలో చిలకలూరిపేట మంత్రి విడదల రజిని రెండు సంవత్సరాల క్రితం అట్టహాసంగా ప్రారంభించిన జగనన్న కాలనీలలో సగం మందికి పట్టాలిచ్చి, సగం మంది లబ్ధి దారులకు పట్టాలు ఇవ్వలేదని నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ మండల రెవెన్యూ అధికారికి పిర్యాదు చేశారు. ఇచ్చిన పట్టాల తాలూకు ప్లాట్లు ఎక్కడున్నాయో కూడా లబ్ధిదారులకు ఇప్పటి వరకు తెలియదని మరి కొంతమందికి ఇప్పటివరకు పట్టాలు మంజూరు చేయలేదన్నారు. అలానే నాదెండ్ల మండలంలో రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు వాటి ఊసేలేదు. రేషన్ కార్డుల గురించి స్థానికులు వాలంటీర్లను అడిగితే ఇప్పుడు లేవు ఇప్పుడు రావు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. ఇదే మండలంలో అర్హత ఉండి ఓట్ల కోసం దరఖాస్తు చేసుకోగా వాటిపై ఎలాంటి విచారణ లేకుండానే స్థానికంగా ఉండే అధికారులు వాటిని రిజెక్ట్ చేయడం జరిగింది. అంటూ మండల రెవెన్యూ అధికారిని వివరణ కోరారు. అందుకు స్పందించిన రెవెన్యూ అధికారి అన్నిటిపై తగిన చర్యలు తీసుకుంటామని సమాధానం చెప్పారు. నాదెండ్ల మండల ఎమ్మార్వో ను కలిసిన వారిలో నాదెండ్ల గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జి.డి.సి.సి బ్యాంక్ ప్రెసిడెంట్ నల్లబోతు హరిబాబు సాతులూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సైన్స్ క్విజ్ విజేతలకు బహుమతుల ప్రధానం

లయన్ డిస్టిక్ గవర్నర్ సత్యనారాయణ

ధర్మారం, డిసెంబర్ 21 (యదార్థవాది) : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం చేశారు. ధర్మారం మండల విద్యాధికారి పి.ఛాయాదేవి పర్యవేక్షణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 258 డిస్టిక్ గవర్నర్, బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ ముఖ్య అతిధులుగా పాల్గొని లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షులు తాళ్లపల్లి సురేందర్ గౌడ్ అధ్యక్షతన ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సైన్స్ క్విజ్ పోటీలలో బాగంగా మండల స్థాయి లో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. పోటీలు క్లబ్ ఆధ్వర్యంలో ధర్మారం మండలంలోని 15 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకులాలు,మోడల్ స్కూల్స్, కేజీబీవీలల్లో చదువుతున్న విద్యార్థులలోని సైన్స్ పరిజ్ఞానాన్ని , ప్రతిభ ను గుర్తించడానికి పాఠశాల స్థాయి నుండి మండల,జిల్లా, మల్టిపుల్,నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఛాయాదేవి క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మామిడిశెట్టి శ్రీనివాస్,కోశాధికారి గడ్డం శ్రీనివాస్,పిఆర్ఓ -1 అమరపల్లి నారాయణ, పిఆర్ఓ-2 బైరి చంద్రమౌళి, సభ్యులు తోడేటి మురళి, కొలముల సంజీవ్ యాదవ్, వరిమడ్ల రాజ్ కుమార్,సన్నిధిరావు గెలుపొందిన పాఠశాలల ఉపాధ్యాయులు ఆంజనేయులు,గంగారెడ్డి, వెంకటేశ్వర్లు, ఉషశ్రీ మల్లికార్జున్,రాజు నాయక్ విద్యా కార్యాలయ సిబ్బంది సునీత, సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

కోరుకొండ, డిసెంబర్ 21 (యదార్థవాది) : నవరత్నాల పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జీవనోపాధి మెరుగుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని చర్యలు చేపడుతున్నారని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. బుధవారం కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో రెండో రోజు గడపగడపకు కార్యక్రమంలో సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి,సంక్షేమ పథకాలు వస్తున్నాయా?వాలంటీర్స్ సిబ్బంది సచివాలయం సిబ్బంది ఇంటి ఇంటికి వచ్చి సంక్షేమ పథకాలు యొక్క వివరాలు తెలియజేస్తున్నారా?అని గ్రామస్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెడుతున్న పథకాల పల్ల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ లేకుండా,అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు. మధురపూడి గ్రామానికి చెందిన కవల సూర్యనారాయణ గత కొంతకాలంగా సదరం సర్టిఫికేట్ కోసం అనేకమార్లు అధికారులు చుట్టూ తిరిగినా ఫలితం లేదని దయచేసి సదరం సర్టిఫికెట్ ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు వినిపించుకోగా తక్షణమే స్పందించిన ఆయన సంబంధిత అధికారులను పిలిపించి సదరం సర్టిఫికెట్ ఇప్పించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మధురపూడి గ్రామానికి చెందిన ఆకుల దేవి గత ప్రభుత్వంలో అర్హత ఉన్న సంక్షేమ పథకాలు అందేవి కాదని, నేడు జగనన్న ప్రభుత్వములో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అందుకు నేనే ఉదాహరణ అని ఈ ప్రభుత్వంలో తమ కుటుంబానికి అమ్మ ఒడి ఆసరా పథకాలు అందాయని ఆమె తెలియజేశారు. సంక్షేమ పథకాలతో సీఎం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మేలు ఎప్పటికీ మరువలేమని తమ కష్టాలలో అండగా ఉంటున్న జగనన్నకు అండగా ఉంటూ ఆయన రుణం తీర్చుకుంటామని పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేశుల పోశయ్య ఇడుగుమిల్లి సత్యనారాయణ బత్తినత్రిమూర్తులు తిరుమలనాధుని పెద్దకాపు ఆకుల శ్రీను, కొండపల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఈడి వేధింపులకు నిరసన

మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు

తాండూరు, డిసెంబర్ 21 (యదార్థవాది) : ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ఈడి అధికారులు నోటీసులు జారీ చేయడంతో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ తాండూరు పట్టణ అధ్యక్షులు నయుం అపూ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో, ప్రజా ప్రతినిధులతో కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. తాండూర్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వర్గీయులైన నాయకులు,కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరకుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. బిజెపి నాయకుల ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాన్ని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బట్ట బయలు చేసినందుకే బిజెపి నాయకులు కక్ష సాధింపు కార్యక్రమాలు చేపడుతున్నారని మండిపడ్డారు. బిజెపి పార్టీ మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. మురళీకృష్ణ గౌడ్ తో కలిసి ఉన్న వారందరికీ ద్రోహం చేశారని వారిపై మండిపడ్డారు. వారిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని స్పష్టం చేశారు. మురళి కృష్ణ గౌడ్ మంచి వ్యక్తిగా మారాలని ఆశిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విజయ్ దేవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింలు, చంటి యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా, డిసెంబరు 21 (యదార్థవాది) : ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని తిరుమల హార్మోని అపార్ట్మెంట్ పక్కనుండి వెళ్లే నాలాపై రిటర్నింగ్ వాల్ నిర్మాణంతో పాటు ఏఎస్ రావునగర్ లోని జపానీస్ పార్క్ సమీపంలో వీడీసీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.174.80 లక్షలతో అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిలాల్ ,ఏఈ తిరుమలయ్య, జలమండలి మేనేజర్ ప్రపంతి, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ బి బ్లాక్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్, ఏఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమార స్వామి రజక, బీఆర్ఎస్ నాయకులు బేతాళ బాలరాజు, కందుల లక్ష్మీనారాయణ, ఏనుగు సీతారాం రెడ్డి, రాంచందర్ గౌడ్, నాయకులు రహీం, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

మనోహరాబాద్, డిసెంబర్ 21 (యదార్థవాది) : మనోహరాబాద్ మండలం రామయ్ పల్లి గ్రామంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘనట వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాజ్ కుమార్ తండ్రి కలలి నరసింహులు (45) మనోజ్ కుమార్ ను, కర్రతో కొట్టడంతో గ్రామస్తులు చూశారని మనస్థాపానికి గురై మనోజ్ కుమార్ అనే వ్యక్తి మంగళవారం రోజున తన ఇంటి పైకప్పు సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయాడని అతడి తల్లి పద్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసులు దర్యాప్తు చేస్తూ శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఒక ప్రకటనలు ఎస్ఐ. ఎల్. రాజు గౌడ్ పేర్కొన్నారు. కేసును దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సీఎం జగన్ యెడల క్రైస్తవులు కృతజ్ఞతతో వున్నారు

-యలమంచిలి ప్రవీణ్

తిరుపతి, డిసెంబర్ 21(యదార్థవాది) : ఆంధ్రప్రదేశ్ లోని పాస్టర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందించడం శుభపరిణామమని ఇందుకు రాష్ట్రంలోని క్రైస్తవులందరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్ల కృతజ్ఞతతో ఉన్నారని ఆంధ్ర ప్రదేశ్ యలమంచిలి ప్రవీణ్ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బాపట్ల జిల్లా చుండూరు ఎలిఫ్యాడ్ వద్ద జగన్‌ని కలిసిన ప్రవీణ్ పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బరియల్ గ్రౌండ్స్ కేటాయించాలని, ఒకవేళ ఉచితంగా ఇవ్వలేకపోయినా ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించి ప్రభుత్వం దగ్గర అలినేషన్ ద్వారానైనా క్రైస్తవులకు భూమి కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నాగార్జున, అధ్యక్షులు దిశ బాలరాజు, ప్రధాన కార్యదర్శి వానలో డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

పొగ మంచు తో పది వాహనాలు ఢీ

నాదెండ్ల, డిసెంబర్ 21(యదార్థవాది) : నాదెండ్ల మండలం గణపవరం యడ్లపాడు మధ్య జాతీయ రహదారిపై బుధవారం ప్రమాదం జరిగింది. పొగ మంచు వలన పది వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ప్రమాదం లో పలువురికి గాయాలు అవడంతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

హత్య మిస్టరీని ఛేదించిన పోలీసులు

తూప్రాన్, డిసెంబర్ 21 (యదార్థవాది) : తూప్రాన్ పట్టణంలో పెద్ద చెరువు సమీపంలో పసుల దినేష్ (20) అనే యువకుని తల పైన బలమైన ఆయుధాలతో కొట్టి చంపి చెట్ల పొదలలో పడేసిన కేసులో నిందితులు నీలం అజయ్, సర్గం నీరజ్ కుమార్ లను బుధవారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. వారు దినేష్ గతంలో తమ తల్లి అక్కలను అవమానపరిచే విధంగా బూతు మాటలు తిట్టాడని కక్షగట్టి దినేష్‌ను పథకం ప్రకారం తల పైన బలంగా కొట్టి చంపామని నేరస్తులు ఒప్పుకున్నారు. నేరస్తుల వద్ద నుండి హత్యకు ఉపయోగించిన చాకులను, స్టీల్ రాడ్లను, సెల్ ఫోన్ లను స్వాధీన పరచుకుని వారిద్దరిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు ప్రవేశ పెట్టినట్లు పోలీసుఉన్నత అధికారులు పేర్కొన్నారు. హత్య కేసును చేదించడంలో ప్రముఖ పాత్ర వహించిన సిఐ. శ్రీధర్ ను, ఎస్సై. సురేష్ కుమార్ ను సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

మైనారిటీల నుండి దరఖాస్తుల ఆహ్వానం

రామడుగు, డిసెంబర్ 21 (యదార్థవాది) : మైనారిటీ కార్పొరేషన్ 2022-23 సంవత్సరానికి సంబంధించి మైనారిటీ కమ్యూనిటీ అభ్యర్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను అభ్యర్థి వయస్సు 22 నుండి 55 సంవత్సరాలు లోపు ఉండి మైనారిటీ కమ్యూనిటీ ధ్రువీకరణ పత్రం, లక్ష యాభై వేల రూపాయల లోపు ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డులు కలిగి ఉంటే 2023 జనవరి 5వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాగిడి

రామంతపూర్, డిసెంబర్ 21 (యదార్థవాది) న్యూ లైఫ్ బాప్టిస్ట్ చర్చ్ రామంతపూర్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ సీనియర్ పాస్టర్ టొంక శామ్యూల్ నవీన్ కుమార్ ఆహ్వానం మేరకు మినీ క్రిస్మస్ వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డిని న్యూ లైఫ్ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులు శాలువాతో సన్మానించినారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నందుకు తాను సంతోషం వ్యక్తపరుస్తూ, న్యూ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రిస్మస్ పండుగ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో న్యూ లైఫ్ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులు గుండం మధు, శేఖర్, మేడ్గల్ మల్కాజ్గిరి ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గజేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ నరేష్, కిషన్ నాయక్, రమేష్ నాయక్, సాయిబాబా, శ్రావణ్, టొల్లు వెంకట్, పవన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదవ వార్డులో... శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

రాజేంద్రనగర్ డిసెంబర్ 21 (యదార్థవాది) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వేముగోపాల్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం 3 వ రోజు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని 5 వ డివిజన్ లో కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి నిర్వహించడం జరిగినది, 5 వార్డులోని అన్ని కాలనీలలో పారిశుధ్య కార్మికులు రహదారులను శుభ్రంగా ఊడ్చి చెత్తా చెదారాన్ని సుచ్ ట్రాక్టర్ ఆటోలలో డంపింగ్ యార్డుకు తరలించారు రోడ్డుకు ఇరువైపుల పెద్దగా పెరిగిన పిచ్చి మొక్కలను డోజర్ సహాయంతో తొలగింపజేశారు. కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ తో కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించి రోడ్డును శుభ్రంగా ఉద్ధరం వలన అయా కాలనీల రహదారులకు మెరుగుదల దిద్దినట్లు కనిపించడమే కాకుండా ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు.స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో కాలనీవాసులు పాలుపంచుకోవాలన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ శానిటరీ జవాన్లు మల్లేష్ నరేష్ యాదగిరి సుభాష్ నరేందర్ రామాంజులు కృష్ణ వెంకటేష్ గిరి తోపేక్ లక్ష్మినారాయణ జగన్ శ్రీధర్ రాము పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఉప్పల్, డిసెంబర్ 21 (యదార్థవాది) ఎస్ జి ఆర్ ఐ 33/11 కెవి అవుట్ డోర్ సబ్ స్టేషన్ వారిచే మరమ్మత్తుల కారణంగా ఈనెల 22 వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ టొంతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నవ్ స్టేషన్ పరిధిలోని సైకోర్టు కాలనీ బ్యాంక్ కాలనీ రామచంద్ర నగర్ అంబేద్కర్ నగర్ గీస్ హిల్స్ సర్రే ఆఫ్ ఇండియా ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారు వ్యాపారవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ టొంతల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ఘట్కేసర్ డిసెంబర్ 21(యదార్థవాది) ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,4,5,6,7,8,9,10,11,12,13,14,15,16,17,18,19,20,21,22,23,24,25,26,27,28,29,30,31,32,33 వార్డులకు చెందిన 33 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ పోతరాజు సుధీర్ రెడ్డి, వైస్ చైర్మన్ పోతరాజు సునీత రెడ్డి, కమిషనర్ ఎన్.మహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పీఠాధిపతులను కలిసిన.. త్రిదండిఅష్టాక్షరీ రామానుజ జీయర్ స్వామి

కర్నూలు డిసెంబర్ 21 (యదార్థవాది) మార్చి ఒకటవ తేదీన కర్నూలులో వెలసినటు వంటి శ్రీ గోదా రంగనాథస్వామి అలయ ప్రతిష్ఠాన మహోత్సవానికి శ్రీ రామచంద్ర స్వామి దీక్షాదివతలుల ప్రమహసూన పరివారాజకారాయుల శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరీ సంహత్మూర రామానుజ జీయర్ స్వామిజీ, శ్రీమఠం మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ గుబుదేంద్ర తీర్థుల వారిని కలుసుదానికి మంత్రాలయం కు విచ్చేశారు. వీరికి శ్రీ మఠం అధికారులు ఘీంద స్వామి, అస్సిస్టెంట్ మేనేజర్ ఐ.ని. నరసింహస్వామి స్వాగతం పలికారు.ముందుగా గ్రామ దేవత మాంచాలమ్మను దర్శించుకుని అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనంను దర్శించుకున్నారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతులు శేష వస్త్రము, రాఘవేంద్ర స్వామి మూమొలి ఫల మంత్రాక్షతలు ఇచ్చారు. కర్నూలులో నిర్మిస్తున్న ఆధ్యాత్మిక కేంద్రం గురించిన విశేషాలు, శ్రీ గోదా రంగనాథ రామానుజ కూటమి చారిటబుల్ ట్రస్ట్ కర్నూలు వారు చేస్తున్న ధార్మిక సేవా విశేషాలను గురించి వివరించారు.ప్రతిష్ఠాపన కార్యక్రమానికి విచ్చేయుటకు శ్రీమఠాధిపతులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గోదా రంగనాథ రామానుజ కూటమి చారిటబుల్ ట్రస్ట్ సభ్యసాపక అధ్యక్షులు శ్రీమాన్ మారం నాగరాజు గుప్తా, పల్లెర్ల నాగరాజు, పెరుమాళ్ళ బాల సుధాకర్, శ్రీమాన్ మాధవాచార్యులు,కర్నూలు జిల్లా అర్చక సమాజ ప్రతినిధి మంత్రాలయం సూర్యనారాణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

రజకుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

చిలుకా నగర్ డిసెంబర్ 21 (యదార్థవాది) తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం చిలుకా నగర్ డివిజన్ గాంధీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దిగ్విజయ మహోత్సవాలకు బన్సాల గీత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ రజకుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని,వారికి సెంకు 250 యూనిట్ల ఉచిత కరెంట్ అందిస్తున్నారని, దోబీ ఘాట్లు నిర్మాణానికి ప్రత్యేక నిదుల కేటాయిస్తూ సమాజంలో వారికి ప్రత్యేక గౌరవాన్ని ఇస్తున్నారన్నారు. చిలుకా నగర్ డివిజన్ లో దోబీ ఘాట్ నిర్మాణం జరుగుచున్నదని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ ను డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రజకుల అభ్యున్నతిపై ప్రత్యేక కృషి చేయాలని కోరగా, కార్పొరేటర్ ఖచ్చితంగా వారి డిమాండ్లు సాధనకై కృషి చేస్తానని అన్నారు, ఒక బీసీ నాయకుడిగా గుర్తించి కార్పొరేటర్ గా గెలుపొందడంలో రజక వృత్తిదారులు తనకు అందించిన సహకారం ను గుర్తు చేశారు, వారికి ఎల్లవేళలా అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్సాల ప్రవీణ్ ముదిరాజ్ , రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి పైల అయ్యయ్య, అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, శ్యామ్, ఉపేందర్, లక్ష్మణ్, అశోక్, బాలరాజు, సుధభ్ర, కొల్లూరి సొందరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్ పూర్ డిసెంబర్ 21 (యదార్థవాది) ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుచుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి పథకం ద్వారా పోటీ పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టారు అభివృద్ధి పనులకు బుధవారం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అత్యాధునిక మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం కోటి పది లక్షల రూపాయలతో పనులు ప్రారంభించామని మరో కోటి రూపాయలు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 55 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయం టీర్లోరాడు పనులకు శంకుస్థాపన నిర్వహించారు.పటేల్ గూడ గ్రామ పరిధిలోని హరివిల్లు టౌన్షిప్ లో చానుమాన్ దేవాలయం నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఇద్దరిని సుధాకర్ రెడ్డి, ఎంపీపీ దేవానందం, గ్రామ సర్పంచ్ కృష్ణ, వైస్ ఎంపీపీ సత్యనారాయణ,జలహర్ సర్పంచ్ మల్లేష్,పటేల్ గూడ సర్పంచ్ నీలీతా శ్రీకాంత్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజు,స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లెలో... ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

బనగానపల్లె, డిసెంబర్ 21, (యదార్థవాది) బనగానపల్లె పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి 50 కేజీల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటసాని తిరుపాలెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శశి రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ గుండం నాగేశ్వర్ రెడ్డి, సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఐండి బ్రహ్మనంద రెడ్డినూకల వెంకట సుబ్బయ్య, మదన్ మోహన్ రెడ్డి, ఇక తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకలు అందజేసిన ఎమ్మెల్యే

రామంతపూర్ డిసెంబర్ 21 (యదార్థవాది) రామంతపూర్ డివిజన్ లో క్రిస్మస్ సందర్భంగా గాంధీనగర్ లోని రామంతపూర్ మల్టీ లెవెల్ పార్కింగ్ హాల్ లో బుధవారం ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డితో కలిసి రామంతపూర్ కార్పొరేటర్ బందారు శ్రీవాణి పాస్టరుకు క్రిస్టియన్ సోదరసోదరులకు క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగలోపే క్రైస్తవులందరికీ కానుకలను అందజేస్తామని వారు తెలిపారు.

వినాయక నగర్ లో పడిపూజ

వరంగల్ డిసెంబర్ 21 (యదార్థవాది) నాయుడు పెట్రోల్ పంప్ వినాయక నగర్ లో పడిపూజ కాకుంటపల్లి శేఖర్ రెడ్డి కుటీరంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా జరిగింది. పది పూజ హుజారి వెళ్ళప్ర ప్రదీప్ శర్మ గురుస్వామి నిర్వహించారు. కొల్లూరి యోగానంద్ ఆధ్వర్యంలో అయ్యప్ప భజన చేసుకు బాలులను పాదుకా స్వాములను తళ్లేజ పరుస్తూ పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి కర్రే రవీందర్ నిమ్మల నదానందం కొంపెల్లి నవీన్ రెడ్డి శంకర్ స్వామి పరుణ శ్రీనివాస్ సోమ అనిల్ దిక్షవిత కత్తెరపల్లి వేణు వేల్పు కొండ రాకేష్ నెక్కొండ రాజు నంద రమేష్ సందీప్ తదితర ప్రాంతాల అయ్యప్పలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన జడ్పీ చైర్మన్

కొలిమిగుండ్ల, డిసెంబర్21 (యదార్థవాది) కొలిమిగుండ్ల వైసీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా జడ్పీ వైస్ ఎఛ్రర్మోతుల పాపిరెడ్డి, సీఎం జగన్ మీద ఉన్న అభిమానంతో అయన స్వయంగా రక్తం ఇచ్చి, రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జడ్పీ వైస్ఎఛ్రర్మోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎంతోమంది ముఖ్యమంత్రిగా పని చేసినప్పటికీ, ప్రజల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉన్నంత అభిమానం ఎవరికి లేదని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిన ఏకైక ముఖ్యమంత్రి ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఇంత పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి, పేరం సత్యనారాయణ రెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, మొకరాజారెడ్డి, తిమ్మారెడ్డి, పేరం రామ్ శంకర్ రెడ్డి, ఎఛ్రగుడి వెంకటేశ్వర రెడ్డి, కొండయ్య, నందిపాడు గురువు రెడ్డి, కేపీ బాబు, పెట్టికోట కె.వి శివారెడ్డి, రెడ్డి, బాలస్వామి రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు మహేశ్వర్ రెడ్డి, టి దస్తగిరి, టి మల్లేశ్వర్ రెడ్డి, లక్ష్మీ పాల్గొన్నారు.

బోయినిపల్లి, డిసెంబర్ 21 (యదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని కొదురుపాక, సీలోజిపల్లి గ్రామాల్లో బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సెస్ డైరెక్టర్ అభ్యర్థి బోలుమాల శంకర్ కు మద్దతుగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మేడిపల్లి సత్యం, బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో గడపగడపకు తిరిగి భారీగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి, నిరాడంబరుడైన బోలుమాల శంకర్ ను గెలిపించి వారి సేవలు వినియోగించుకోవాలని సెస్ ఓటర్లను అభ్యర్థించారు.

మాతా శిశు ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్

తాండూరు, డిసెంబర్ 21 (యదార్థవాది) : మాతా శిశు ఆరోగ్యం నిమిత్తం ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు అత్యధిక నిధులను కేటాయిస్తుందని ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ వెల్లడించారు. బషీరాబాద్ మండల పరిధిలోని నవల్గా గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సారా మస్ రూర్ అధ్యక్షతన, యునాని వైద్యులు జలాలుద్దీన్ ఆధ్వర్యంలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, వైస్ ఎంపీపీ జడల అన్నపూర్ణ, మండల అభివృద్ధి అధికారి ఎం.రమేష్, సర్పంచ్ లాలప్ప ముఖ్యఅతిథిగా హాజరై గర్భిణీ స్త్రీలకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షకులు అమృత, సుగుణ, ల్యాబ్ టెక్నీషియన్ అభిషేక్, ఫార్మసిస్ట్ హరిప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

బంధువుల ఇంటికి వెళ్లేవారు వివరాలను తెలియజేయాలి

గోకవరం, డిసెంబర్ 21 (యదార్థవాది) రానున్న క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని జగ్గంపేట మండల పరిధిలోని ప్రజలు ఎవరైనా ఇల్లు విడిచి వారి బంధువుల ఇంటికి కుటుంబ సమేతంగా వెళ్లేలా ఉంటే ముందుగా వారి యొక్క వివరాలను స్థానిక వాలంటరీ ద్వారా మహిళా పోలీసులకు తెలియజేయాలని జగ్గంపేట ఎస్సై టీ.రఘునాధరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను పురస్కరించుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు వారి ఇంటి భద్రత దృష్ట్యా గృహాలకు అన్ని వైపులా తాళాలు వేసుకోవడంతో పాటు వెళ్లేటప్పుడు మహిళా పోలీస్‌కు తెలియజేస్తే ఆ ఏరియాలో పోలీస్ నిఘా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. దీంతో మీరు ప్రశాంతంగా మీ ఊరి ప్రయాణాలు ముగించుకుని పండుగ జరుపుకోవచ్చు నన్నారు.

విద్యార్థులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

పెబ్బేరులోని మత్స్య యూనివర్సిటీలో విద్యార్థులకు అవగాహన సదస్సు

వనపర్తి, డిసెంబర్ 21 (యదార్థవాది) : వనపర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మరియు రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారంగా బుధవారం పెబ్బేరులోని మత్స్య యూనివర్సిటీలో 18 ఏళ్ల నిండిన విద్యార్తిని, విద్యార్థులు భావి భారత ఓటర్లుగా నమోదు చేసుకోవాలనే కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ,భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ఇది రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుని, పెబ్బేరు మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కోళ్ల వెంకటేష్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ వైస్ చైర్మన్ కరె స్వామి, బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సీనియర్ నాయకులు బలరాం నాయుడు, సాయిరెడ్డి, విద్యార్థి నాయకులు నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోకం భాస్కర్, నడిమింటి కురుమూర్తి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గుండెచప్పుడైనటువంటి ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర మొత్తం మీద అన్ని ప్రాంతాలలో ఒక పండగలా వేడుకలు జరుగుతున్నాయన్నారు. ఈరోజు రాజానగరం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే కోరుకొండ హెడ్ క్వార్టర్లు లో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రికి మరింత ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం దేవుడు ఆయనకి ఇవ్వాలని, ఏపీని రానున్న రోజుల్లో అన్ని రంగాలలో దేశంలోనే మొట్టమొదటి స్థానం లోఉండేలా శక్తిని, సామర్థ్యాన్ని ప్రసాదించాలని అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు తండ్రికి తగ్గ తనయుడని కొనియాడుతున్నారని రాజా అన్నారు. ప్రపంచంలో ఇంత విప్లవాత్మకమైన మార్పుల్ని పరిపాల వ్యవస్థలోకి తీసుకువచ్చి లబ్ధిదారుని ఇంటికే సంక్షేమ పథకాలయొక్క ఫలాలను, మతాలు, ప్రాంతాలకు పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అందించే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి కాబట్టే ప్రజలు ఇంతగా ఆదరిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలు ఎంపీపీలు కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బచ్చన్నపేట, డిసెంబర్ 21 (యదార్థవాది) : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, రైతుబంధు సమితి మండల కన్వినర్ కల్లూరి సంజీవరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నారాయణపూర్‌లో అనారోగ్యం తో మృతి చెందిన కల్లూరి సంజీవరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారుడు వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్రెడ్డిని ఎమ్మెల్యే ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పని చేసిన సంజీవరెడ్డి ప్రస్తుతం మన మద్యంలో లేకపోవడం బాధకరమన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఎన్నో పదవులు అలంకరించి పార్టీ కోసం పని చేసిన వ్యక్తి సంజీవరెడ్డి అని కొనియాడారు. ప్రభుత్వం, పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ మాసపేట రవీందర్ రెడ్డి, రైతబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, జిల్లా నాయకులు గిరబోయిన అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చెంద్రారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, నాయకులు వేణుగోపాల్, సరెడ్ల బాల్రెడ్డి, దూడల కనుకయ్యగౌడ్, రవి, ఉపేందర్రెడ్డి, సిద్దారెడ్డి, ఫిరోజ్ తదితరులు ఉన్నారు.

ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు

నర్సింహులపేట, డిసెంబర్ 21 (యదార్థవాది) : మండలంలోని వంతడుపుల గ్రామంలో ఆయిల్ పామ్ సాగు పై జిల్లా ఉద్యానవన అధికారి సూర్యనారాయణ ఆయిల్ఫేడ్ జిల్లా ఆఫీసర్ రాములు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సబ్సిడీ వివరాలు సాగు వివరాలు రైతులకు తెలియజేశారు. ఆయిల్ ఫామ్ సాగు చేపట్టే రైతులు క్రింద తెలిపిన దాక్యుమెంట్లుజిరాక్స్ కాపీలను ఇచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 1) ఆధార్ కార్డు జీరాక్స్, 2).బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, 3).పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీ, 4) 1-బి కాపీ జిరాక్స్, 5) పాస్ ఫోర్ట్ సైజు ఫోటో-2, ఆయిల్ పామ్ సాగు కు ఉద్యాన శాఖ అందించు రాయితిలు 193 రూపాయలు ఒక మొక్క ఖరీదు అని, కానీ రైతు చెల్లించవలసినది 20 రూ?లు మాత్రమే అని తెలిపారు. మిగిలినది రాయితి ఎకరానికి 60 మొక్కలు. 4సంవత్సరాల వరకు తోట నిర్వహణ ఖర్చు ఇవ్వబడుతుందన్నారు. మొదటి సంవత్సరం: ఎకరాకు 2100రూ.అంతరపంట వేసినందుకు ఎకరానికి 2100రూ.మొత్తం ఎకరానికి 4200 రూ. రెండవ సంవత్సరం పైన తెలిపినవిధంగా ఎకరానికి రూ. 4200, మూడవ సంవత్సరం: పైన తెలిపిన విధంగా ఎకరానికి రూ. 4200 ఎకరానికి నాల్గవ సంవత్సరం పైన తెలిపిన విధంగా రూ. 4200 ఇవ్వబడుతుందని వెల్లడించారు. రైతు ఎన్ని ఎకరాలు సాగు చేపట్టినా రాయితీ ఇవ్వబడుతుందని, డ్రిప్ సేద్యం ద్వారా నీరు అందించుటకు 80% నుండి 100% వరకు రైతు కేటగిరి ననుసరించి రాయితీ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, గ్రామ రైతు బంధు కోఆర్డినేటర్ సంజీవరెడ్డి, ఏఈవోలు కరిష్మా, మౌనిక, తో పాటు వివిధగ్రామాల రైతులు పాల్గొన్నారు.

భారత్ జోడోయాత్ర చారిత్రాత్మక విజయం

- కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను ప్రతి ఇంటికి చేరవేయాలి
- రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జనవరి 26 నుంచి సకలజనుల సంఘర్షణ యాత్ర
- మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి, డిసెంబర్ 21 (యదార్థవాది) : వనపర్తి జిల్లా కేంద్రంలో దాఫలక్ష్మయ్య ఫంక్షనల్ నందు హత్ సేహత్ జోడో అభియాన్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జి.చిన్నారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, మెంబర్ అఫ్ పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర దేశ చరిత్రలో చాలా గొప్పగా నిలుస్తుందని దేశానికి ఏం కావాలి, ప్రజల కష్టాలను ఎలా తీర్చాలి దేశ బక్కత కోసం దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్నారని భారత్ జూడయాత్ర ఉదేశాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను ప్రతి ఇంటికి చేరవేయాలని వారు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలది లోపల దోస్తే బేటా కుస్తీ అంతే తప్ప ఆ రెండు పార్టీలు వేరు కాదని ఆరోపిస్తూ ఆ రెండు పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఇంటికి చేరివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాషరావు, వనపర్తి టౌన్ అధ్యక్షులు డి.కిరణ్ కుమార్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, ఫిషర్ చైర్మన్ యాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ గౌడ్,మహిళ కాంగ్రెస్ నాయకురాలు శ్రీలతా రెడ్డి, కౌన్సిలర్ బ్రాహ్మం, చిన్నంబాయి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, పెబ్బేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ విజయవర్ధన్ రెడ్డి,బీరయ్య, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంజాయి రమేష్, వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దివాకర్ యాదవ్, ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శులు కృష్ణవర్ధన్ రెడ్డి,అనుదీప్,శేఖర్,ఎండి. బాబా, ఎండి వహీద్,రణధీర్ రెడ్డి,ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, చీర్ల చంధర్, కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజాద్ ఆలీ, రామచంద్రయ్య, సత్య శీల రెడ్డీ, మణ్యంకొండ, నరసింహ్మ, ఎంపీటీసీ ఎల్లస్వామి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకిరామ్, కదిరె రాములు, మరియూ కాంగ్రెస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, బూత్ ఎన్రోలర్లు, పార్టీ అనుబంధ సంగాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోనడం జరిగింది.

కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలి

బోడుప్పల్, డిసెంబర్ 21 (యదార్థవాది) : భారత కమ్యూనిస్టు పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు రచ్చ కిషన్, ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపుమేరకు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రకటించిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని మేడిపల్లి మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ లు పంచాలని మేడిపల్లి భగత్ సింగ్ నగర్ లో 48 సర్వే నెం. ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్నవారికి వాళ్లకు పట్టాలి వాళ్ళని. కోరారు. కొత్త రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు, మరి ఇతరత్రా పెన్షన్లు అర్హులైన పేదలకు వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకోవడానికి ఆరు లక్షలు ఇవ్వాలని మేడిపల్లి మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలని కాపాడాలని కోరారు. బోడుప్పల్ గౌతమ్ నగర్ లో సర్వే నెం 63/26 టూ 63/38 భూములను కబ్జా చేస్తున్న అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. మేడిపల్లి మండలం జంట కార్పొరేషన్ లో జరుగుతున్నటువంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు జె.లక్ష్మి, ఏ.ఐ.టీ.యూ.సీ. మండల కార్యదర్శి దండు రమేష్, ఎన్,ఐ,ఎఫ్,డబ్ల్యు, మండల కార్యదర్శి సిహెచ్. మాధవి ,బి కే,ఎం, యు, మండల కార్యదర్శి అధ్యక్షులు కే.మహాలక్ష్మి, బి బలయ్య, ఏ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి అన్వర్, చిన్న బాబు, హరీష్, జి.చంద్రయ్య, కృష్ణమూర్తి, ఇస్తారు, యాదమ్మ, మేకల లక్ష్మి, పి. ఆండాలు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమాల పై ఫిర్యాదు చేసేందుకు నాయకులు సిద్ధం

గోకవరం, డిసెంబర్ 21 (యదార్థవాది) అక్రమాలకు కొమ్ము కాస్తున్న అధికారుల పై ఫిర్యాదులు వెళ్తున్నాయి. కబ్జాలకు అండగా ఉన్న ఉద్యోగుల పై జిల్లా అధికారులకు కంప్లైంట్ చేసేందుకు రంగం సిద్ధం అయింది. గోకవరంలో అధికారుల పై ముగ్గురు నాయకులు ఫిర్యాదు చేయడానికి ముందుకు వచ్చారు..ఈ నాయకుల ఫిర్యాదులు తరువాత ఇంకా ఎంతమంది నాయకులు పోరాటంలో పాలు పంచుకుంటారో వేచి చూడాలి.. గోకవరం పంచాయితీ పరిధిలో ఎన్నడూ లేని విధంగా భూ కబ్జాలు దర్జాగా జరిగాయి. అధికారుల కళ్ళ ముందే అక్రమణలు జరుగుతున్న పట్టించుకోవడం లేదు.. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అందరికి తెలిసిన విషయమే. ఎందుకంటే కబ్జాదారుల దర్జాగా కబ్జా చేస్తుంటే వారికి వత్తాసుగా అధికారులు మాట్లాడు తున్నారు అంటే అందరికి అర్థం అవుతుంది..ఇప్పుడు గోకవరం అధికారులు విషయంలో ఖచ్చితంగా ఫిర్యాదులు వెళ్తున్నాయి..కొన్ని ఫిర్యాదులు నేరుగా జిల్లా అధికారులకు ఇచ్చి, సంబంధిత అధికారుల పని తీరు గురించి వివరిస్తారు.కొందరు అధికారులు పై ఇప్పటికే తీవ్ర విమర్శలు ఉన్నాయి..ఇద్దరు అధికారుల పై జనాలు మండి పడుతున్నారు..ఈ అధికారులు పై ఎప్పటి నుండో విమర్శలు ఉన్నాయి.. వీళ్ళు గతంలో పని చేసిన ప్రాంతంలో తీవ్ర విమర్శలు గట్టిగా వినిపించాయి. ఇప్పుడు ఇక్కడ కూడా వీరి పై ఫిర్యాదులు వెళ్తున్నాయి.. ప్రస్తుతం ముగ్గురు నాయకులు కబ్జాలకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.. గోకవరం నుండి కొత్తపల్లి వెళ్లే రోడ్డు లో అక్రమాలు, కోరుకొండ వైపు ఎటువంటివి జరిగాయో ఆరా తీస్తున్నారు.

కాంస్య పథకం విజేతకు అభినందనలు

మల్కాజిగిరి, డిసెంబర్ 21(యదార్థవాది) : 71వ ఆల్ ఇండియా పోలీస్ క్లస్టర్-2022 (బ్యాస్కెట్ బాల్, హ్యాండ్‌బాల్)లో టేబుల్ టెన్నిస్ మహిళల సింగిల్స్ (ఓపెన్) పోటీలో కాంస్య పతకం సాధించిన రాచకొండ కమిషనరేట్ నేరాలు, రోడ్డు భద్రత డీసీపీ బొల్లవరపు శ్రీలాలను, బుధవారం రాచకొండ సీపీ మహేశ్ భగవత్ బిపీఎస్ సత్కరించి అభినందనలు తెలిపారు. కాగా, జలంధర్‌లో డిసెంబర్ 10 నుండి 15 వరకు పంజాబ్ పోలీసులు ఆధ్వర్యంలో వాలీబాల్, యోగా, టేబుల్ టెన్నిస్ సెపక్ తక్రా పంజాబ్ ఆర్మ్డ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగాయి. ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో మొదటిసారి టేబుల్ టెన్నిస్ ప్రవేశపెట్టటం జరిగింది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేములవాడ, డిసెంబర్ 21 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో నేడు (గురువారం) వేములవాడ పట్టణం లోని భగవంతరావు నగర్, చెక్కపల్లి రోడ్, శ్యామకుంట,కిడ్స్ కాన్వెంట్ ఏరియా, పోలీస్ స్టేషన్ ఏరియా,మున్సిపల్ కార్యాలయం ఏరియా,న్యూ ఆంధ్రా బ్యాంక్ (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)ఏరియా,నటరాజ్ విగ్రహం ఏరియా, మెయిన్ టెంపుల్ ఏరియా,ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏరియా, బద్దిపోచమ్మ గుడి ఏరియాలో ఉదయం 10 గంటల నుండి మధ్యహ్నం 3 గంటల వరకు మెయింటనెన్స్ కారణంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగునని, కావున వినియోగదారులు గమనించి సహకరించాలని పట్టణ సెస్ ఏ ఈ సుష్మ ఒక ప్రకటన విడుదల చేశారు.

సంతాన సాఫల్య వైద్య శిబిరం

వేములవాడ, డిసెంబర్ 21(యదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని సహస్ర హాస్పిటల్ డాక్టర్ ఉష అధ్వర్యంలో బుధవారం ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహించారు. రజనీ ఫెర్టిలిటీ సెంటర్ గ్రూప్ ఆఫ్ రేనే హాస్పిటల్ కరీంనగర్ వారి పక్షాన మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఇన్సెర్టిలిటీ స్పెషలిస్ట్ రజనీ ప్రియదర్శిని వైద్య సేవలందించారు. వైద్యశిబిరం లో భాగంగా హాజరైన పిల్లలు లేని దంపతులకు ఉచిత కన్సల్టేషన్,ఉచిత స్కానింగ్, ఉచిత కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరంలో 100కు మందికి పైగాదంపతులు హాజరై వైద్య సేవలు వినియోగించుకున్నారు.

గౌరీదేవిపేటలో జగన్ జన్మదిన వేడుకలు

ఎటపాక, డిసెంబర్ 21 (యదార్థవాది) : అల్లూరి జిల్లా ఎటపాక మండలం గౌరిదేవిపేట గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రంపోచొడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆదేశాల మేరకు ఎటపాక మండలం గౌరీదేవిపేట పంచాయతిలో పిఎసియస్ చైర్మన్ ఆధ్వర్యంలో జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి వృద్ధులకు చీరల పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా పిఎసియస్ చైర్మన్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి సుదీర్ఘ పాధయత్రలో రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన నవరత్నాలు 98 శాతం నెరవెర్చరని నేరుగా సంక్షేమ పథకాలు అన్నీ అర్హులు బనా అందరికి ఒక్క బటన్ నొక్కి బ్యాంక్ లో జమ చేసిన ముఖ్యమంత్రి దేశంలో ఓకే ఒక్కడూ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ సందర్భంగా కొప్పులవెంకటేశ్వరరావు, కోదూరు. సాంబశివరావు, జంగల సాయిబాబా, మొగిలిచందూ మొగిలి సర్వేశ్వరరావు, మరసు నాగేశ్వర రావు, మారసు సత్యనారాయణ చుక్క అప్పలరెడ్డి, దార భద్రం, తామరపల్లి ప్రదీప్ కొలురి. వెంకన్న, బీ.మణీ వెంకన్న ధార సూరిబాబు కురసం శేఖర్, సిమ్ములు, సాయి పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ఆహ్వానం

రాజేంద్రనగర్ డిసెంబర్ 21 (యదార్థవాది) ఈ నేల 23 న మణికొండ మున్సిపల్ మణికొండ క్వాటర్స్ బాప్తిష్ చర్చ్ లో సాయంత్రం 5 గంటలకు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మణికొండ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు తెలిపారు. ఈ వేడుకలకు హాజరై రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు అందజేస్తున్న కానుకలను క్రైస్తవ సోదర సోదరీమణులకు పంపిణీ చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి క్రిస్మస్ వేడుక ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగిందన్నారు.ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో డాక్టర్ కౌన్సిలర్ వసంత్ చౌహాన్ ఏరువుల కుమార్ శ్రీకాంత్ ఉన్నారు.

ఎల్వోసి అందజేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ డిసెంబర్ 21(యదార్థవాది) జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ఎర్రగడ్డ డివిజన్ కు చెందిన అబ్దుల్ బారికు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఎల్ ఓ సి లెటర్ ద్వారా ఆపరేషన్ కు సహకరించిన ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షహీన్ బేగం డివిజన్ అధ్యక్షులు సంజీవ, కాంటెస్టెడ్ కార్పొరేటర్ పల్లవి యాదవ్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా యార్లగడ్డ

దమ్మపేట డిసెంబర్ 21 (యదార్థవాది) దమ్మపేట మండలంలో పాత్రికేయ వృత్తిలో ఎన్నో సంవత్సరాలుగా ఆపదలో ఉన్న తోటి పాత్రికేయ మిత్రులకు చేదోడు వాదోడుగా నిలిచి సమాజంలో పత్రిక స్వేచ్ఛ కోసం పోరాడే వ్యక్తిత్వం గల యార్లగడ్డ ఈశ్వరరావును దమ్మపేట మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా యార్లగడ్డ ఈశ్వరరావును ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ప్రకటించారు.ప్రెస్ క్లబ్ నూతన ఉపాధ్యక్షులుగా గట్ల శ్రీనివాసరావు,రొయ్యల కుమార్,షేక్ అజీమ్ ప్రధాన కార్యదర్శులుగా పందేటి సత్యనారాయణ మూర్తి. కోశాధికారి గా చిక్కాల శ్రీనివాసరావు. జాయింట్ సెక్రటరీలుగా గోళ్ల గోపీకృష్ణ,కౌలూరి వినోద్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టార్చిలైటుకు ఓటేసి... జోగు రవీందర్ ను గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ

బోయినిపల్లి,డిసెంబర్21 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రం తో పాటుగా మండలంలోని రామన్న పేట, రత్నంపేట,స్తంభంపల్లి గ్రామాలలో బుధవారం భారతీయ జనతా పార్టీ నాయకురాలు, మాజీ చొప్పదండి శాసనసభ్యులు బొడిగె శోభక్క గాలన్న అధ్వర్యంలో భాజపా బలపరుస్తున్న సెస్ డైరెక్టర్ అభ్యర్థి జోగు రవీందర్ పక్షాన సెస్ ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభక్క మాట్లాడుతూ భాజపా బలపరుస్తున్న అభ్యర్థి జోగు రవీందర్ టార్చిలైటు గుర్తుకు మీ అమూల్యమైన ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని,గడపగడపకు తిరుగుతూ సెస్ వినియోగదారులను అభ్యర్థిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాజపా మండలాధ్యక్షులు గుడి రవిందర్ రెడ్డి,లింగంపల్లి రాజు,క్యాతం తిరుపతి రెడ్డి,ఆవుల లక్ష్మారెడ్డి, వివిధ హోదాలో ఉన్న భాజపా నాయకులు, సెస్ వినియోగదారులు పాల్గొన్నారు.

పాఠశాలలో వాటర్ బెల్ కు శ్రీకారం

శరీర భాగాలు సక్రమంగా పనిచేయాలంటే మంచినీరు తాగడం తప్పనిసరి

పినపాక డిసెంబర్ 21 (యదార్థవాది) శరీరంలోని అన్ని భాగాలు సక్రమంగా పనిచేయాలంటే సరైన మోతాదులో నీరు తాగడం చాలా ముఖ్యం అని, సరైన మోతాదులో తాగకపోవడం వల్ల అనేక ఇబ్బందులు కలుగుతాయని ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ చైర్మన్ యూనుస్ షరీఫ్, డైరెక్టర్స్ ఎండీ ఖాదర్ లు అన్నారు. నీటి ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. నీరు తక్కువగా తీసుకోవడం వలన అనేక వ్యాధులకు కారణం అవ్వడమే గాక ఉబకాయం, మలబద్ధకం, కడుపులో గ్యాస్ పెరగడానికి కారణం అవుతాయని ఈ సమస్యలను అధిగమించడానికి ఆరోగ్యంగా ఉండడం కోసం ఎక్సలెంట్ బాషా హైస్కూల్ ఈ బయ్యారం యాజమాన్యం వాటర్ బెల్ అనే వినుత్మకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీని ద్వారా విద్యార్థులు సమయానికి మంచి నీరును త్రాగడానికి అవకాశం ఉంటుంది. మంచినీళ్లు తాగడానికి కోసం ప్రత్యేకంగా వాటర్ బెల్ ను ఏర్పాటు చేసినందుకు విద్యార్థులు డైరెక్టర్ బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ బండారు నరేంద్ర మాట్లాడితూ పిల్లలు ఆరోగ్యాంగా ఉండటం కోసం, మంచినీరు తక్కువగా తీసుకోవడం వలన వచ్చే వ్యాధుల నుండి విద్యార్థులను కాపాడటానికి రోజు రెండు సార్లు ఉదయం, మధ్యాహ్నం ఈ వాటర్ బెల్ అనేది తీసుకురావడం జరిగింది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎండీ యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు బిఆర్ఎస్

సెస్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

బోయినిపల్లి,డిసెంబర్21 (యదార్థవాది) చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల మండలం, నల్లగొండ,తిప్పాయపల్లి గ్రామాలలో బుధవారం రోజున చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బిఆర్ఎస్ పార్టీ సెస్ డైరెక్టర్ అభ్యర్థి కొట్టెపల్లి సుధాకర్ పక్షాన ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. సెస్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొట్టెపల్లి సుధాకర్ కు సూచించిన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థి కొట్టెపల్లి సుధాకర్ తో ఇంటింటికీ తిరిగి రైతు సోదరులతో మాట్లాడి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అంటేనే పనిచేసే పార్టీ,అభివృద్ధి,సంక్షేమం కోసం పాటుపడే పార్టీ అని, ప్రతినిత్యం ప్రజలతో ఉండే పార్టీ అని రైతాంగం సమస్యలు తీర్చడానికి గ్రామాలను అభివృద్ధి చేయడానికి నిరంతరం నేను మీ వెన్నంటే ఉంటానని, ఉంటున్నామని, అభివృద్ధి చేసే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల పోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగారావు,ఏ.ఎం.సి చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి,వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్,సర్పంచులు మేకల లతా మల్లేశం,పిల్లి మల్లేశం, ఎంపీటీసీ చీకట్ల సింధు, మహేందర్ గౌడ్,బారాస పార్టీ మండల అధ్యక్షులు పుల్లి వెంకటేష్ గౌడ్, కోరెం పాక్స్ చైర్మన్ తీపి రెడ్డి కిషన్ రెడ్డి, బోయినిపల్లి మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్ఞా, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ బల్లాల లింగాగౌడ్, తిప్పాయపల్లి,నల్లగొండ గ్రామ బారసా అధ్యక్షులు బాసం పరశురాములు,మల్లేశం, ల్యాగల రాజేశం,దుబ్బాక శ్రీను, మల్లేశం, శ్రీనివాస్, చంద్రయ్య, దండు మల్లయ్య,బొక్కెన కృష్ణ,బాలయ్య, కేశవరావు, మల్లారెడ్డి,వెంకట్ రెడ్డి, అబ్రహం,నేరెల్ల మహేష్, అజయ్ రెడ్డి,బొడ్డు రమేష్,బండి రాజు,కొలాపురం రమేష్,కాయిత రాజు,యువ నాయకులు, కార్యకర్తలు,సెస్ వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ జాతర

గోడపత్రిక కరపత్రాలను ఆవిష్కరించిన నేతలు

గుర్రంపోడ్ డిసెంబర్ 21 (యదార్థవాది) డిసెంబర్ 26 వ తేదీన మెదక్ జిల్లా చేగుంట మండలం పోల్కంపల్లి గ్రామంలో నిర్వహించనున్న కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ జాతర గోడ పత్రిక, కరపత్రాలను బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ డా. బండా ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ముదిరాజ్ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు డా. బోళ్ళ వెంకట్ ముదిరాజులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ పేరున జాతర నిర్వహించే కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం గర్వకారణమని,ఈ జాతరకు ప్రత్యేక నిధులు కేటాయించి సహకరించిన ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్ కు, కేటీఆర్ కు,హరీష్ రావుకు,మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కి,డా. బండ ప్రకాష్ ముదిరాజ్ కు నల్లగొండ జిల్లా ముదిరాజ్ మహాసభ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజులు అందరూ జాతరకు విచ్చేసి కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజుకు జోహార్లు అర్పించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు వెలుగు యాదయ్య ముదిరాజ్, చామలేడు సర్పంచ్ చాడ చక్రవర్తి ముదిరాజ్, భాహ్మణ గూడెం సర్పంచ్ బద్రి యాదయ్య ముదిరాజ్,బీసీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సకినమోని సతీష్ ముదిరాజ్,యువ నాయకులు పూల సహదేవ్, అనిల్,వెలుగు నవీన్,కోటేష్, పొగాకు నారాయణ,వెంకటేశ్వర్లు తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థి ఆకులను గెలిపించండి

బాగంగా బుధవారం మండలంలోని మల్లారం, హన్మాజిపేట గ్రామాలలో భారత రాష్ట్ర సమితి పార్టీ, శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు బలపరిచిన సెస్ డైరెక్టర్ అభ్యర్థి ఆకుల దేవరాజం బీరువా గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారాన్ని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి అధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అధికారపార్టీ బలపరుస్తున్న అభ్యర్థి ఆకుల దేవరాజం ను గెలిపిస్తే సమస్యలు సులువుగా పరిష్కరించబడుతాయని,అభివృద్ధికి,సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ నెలవని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి , మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హన్మండ్లు, రూరల్ మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు ఏష తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలమబాల్ రెడ్డి, రూరల్ మండలం రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కట్కం మల్లేశం,రూరల్ మండలం సర్పంచులు పండుగ తిరుపతి,జంకే విజయ శ్రీనివాస్సిరెడ్డి,మల్లారం ఎంపీటీసీ మల్లారం తిరుపతి , ఉప సర్పంచ్ లు జంకే మధు , ఎల్లాల దశరథం రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తీగల దేవరాజం గౌడ్,పసుల అంజి - జ్యోతి,మండల నాయకులు,సెస్ వినియోగదారులు, ప్రజలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ఈఎస్ఐలో మెరుగైన సౌకర్యాలు కల్పించండి

హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

రామచంద్రపురం,డిసెంబర్ 21 (యదార్థవాది) ఈఎస్ఐ కకార్మికుల సమస్యలను పరిష్కరించని మంత్రి మల్లారెడ్డి ఏనాడూ ఈఎస్ఐ ఆస్పత్రిని సందర్శించిన పాపాన పోలేదని హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య ఎద్దేవా చేశారు. ఈఎస్ఐ ఆస్పత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం ఈఎస్ఐ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ కార్మికులతో కలిసి హింద్ మజ్దూర్ సంఘ్ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈఎస్ఐ కార్మికులు చెల్లించే వంద కోట్లతో కామినేని, యశోద ఆస్పత్రులకు ధీటుగా ఆర్ సీ పురం ఈఎస్ఐ ఆస్పత్రిని తీర్చిదిద్దవచ్చన్నారు. కార్మిక శాఖ మంత్రిగా ఉన్న మల్లారెడ్డి ఏనాడూ ఆస్పత్రిని సందర్శించి కార్మికుల సమస్యలను తీర్చలేదన్నారు. ఆన్ లైన్ లో లేని కంపెనీల పేర్లపై, మందులు పరికరాలతో వెయ్యి కోట్ల కుంభకోణం చేసిన వారిని విచారించి తక్షణమే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో బీహెచ్ఈఎల్ హెచ్ఎంఎస్ అధ్యక్షుడు కంది శ్రీనివాస్ బిక్షపతి జగన్, కార్మికులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు చేయూత

షాద్ నగర్ కమ్మ మహిళా సేవా సమితి

షాద్ నగర్ డిసెంబర్ 21 (యదార్థవాది) జడ్చర్ల లో గల శ్రీ సత్యేశ్వర సేవా ఆశ్రమంలో సుమారు 86 మంది మానసిక వికలాంగులకు షాద్ నగర్ కమ్మ మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం, పండ్లు పంపిణీ చేసి ఆశ్రమానికి 11 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాల్లు మాట్లాడుతూ మతి స్థిమితం లేక పిచివాళ్ళలా రోడ్లపై తిరిగే అభాగ్యులను చేర దేసి వారికి అన్ని విధాలుగా సేవ చేస్తూ వారి ఆలనా పాలన చూస్తున్న నిర్వాహకులను అభినందించారు. వీరికి మా వంతుగా సహాయం చేయటం సంతోషంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాతూరి ఇందిరా దేవి, పినపాక మంగాదేవి, నువ్వుల రమాదేవి, జొన్నల గడ్డ మాదవి, పాతూరి ఉదయ్, ఆలూరి నాగరాజ, గుదే శివ రాణి, భీమినేని నాగమెల్లేశ్వరి, పోపురి అంజలి, మాకినేని వాణి, కల్లూరి నగ లక్ష్మి, దండమూడి సాయి భార్గవి, వట్టికుటి విజయ, బొల్లినేని శ్రీదేవి, ఆలపాటి విజయ, నాగుల పాటి తులసి తదితరులు పాల్గొన్నారు.

ఫలక్ నుమా డిపోకు ఇంధన పొదుపు అవార్డు

ఇంధన పొదుపు అవార్డ్ అందుకున్న డిపో మేనేజర్ జకీర్ హుస్సేన్

హైదరాబాద్ డిసెంబర్ 21, (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) కి రెండు ఇంధన పొదుపు అవార్డులు వరించాయి. జనగామ, ఫలక్ నామా డిపోలకు రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డులు - 2022 దక్కాయి. రవాణా రంగంలో ఎక్కువగా ఇంధనాన్ని ఆదా చేసినందుకు హైదరాబాద్ లో ఉన్న 27 డిపోలలో ఫలక్ నుమా డిపోకు సిల్వర్ అవార్డు లభించింది. హైదరాబాద్ ఖైరతాబాద్ లో మంగళవారం విశ్వేశ్వరయ్య భవన్ లో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. తెలంగాణ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి టీఎస్ ఆర్టీసీ చీఫ్ మెకానికల్ మేనేజర్ రఘునాథరావుతో పాటు ఫలక్నుమా డిపో మేనేజర్ జకీర్ హుస్సేన్ ఈ అవార్డును అందుకున్నారు.కాగా,ఫలక్ నామ డిపోకు ఇంధన పొదుపు అవార్డు రావడం పట్ల డిపో మేనేజర్ జకీర్ హుస్సేన్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మేనేజర్ జకీర్ హుస్సేన్ మాట్లాడుతూ నాతో పాటు ఇంధనాన్ని పొదుపు చేసిన నా సహచర్యోగులు మెకానిక్ అసిస్టెంట్ ఇంజినీర్ వ్యాస్,డ్రైవర్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ యం ఆర్ కే రెడ్డి ల కృషి, పట్టుదలతో మాకు అవార్డు వరించిందని,హైదరాబాద్ లోనే మా డిపో మొదటి స్థానంలో ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు.

ఖమ్మం సభకు తరలిన టీడీపీ శ్రేణులు

మల్కాజిగిరి డిసెంబర్ 21 (యదార్థవాది) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హజరైన ఖమ్మంలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కందికంటి ఆధ్వర్యంలో బుధవారం టీడీపీ శ్రేణులు మల్కాజిగిరి నుంచి భారీ గా తరలి వెళ్ళారు. సఫిల్ గూడ ట్యాంక్ బండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర నాయకులు వగ్గు చంద్రశేఖర్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పార్టీ బలోపేతంపై చంద్రబాబు నాయుడు దృష్టి సారించడం తమందరికి ఆనందంగా ఉందన్నారు. ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ కు పార్టీ అధినేత చంద్రబాబు హాజరు కానుండటంతో కార్యకర్తలలో హర్షం వ్యక్తమవుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరణం గోపి పిట్ల రామకృష్ణ , గొల్లగూడ శ్రీనివాస్, సురేష్ కుమార్ సింగ్, గుంటి భీం రాజు, బుర్ర రాజు గౌడ్, రమేష్, మనోజ్ కుమార్ సింగ్, ఎం. మాల్యాద్రి, సుధాకర్, లక్ష్మణ్, వరుణ్, మధు, ఈశ్వర్, నరసమ్మ, అన్నపూర్ణ, మాధవ్,రవి, గూడ నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలి

రాజేంద్రనగర్ డిసెంబర్ 21 (యదార్థవాది) డివిజన్ పరిధిలో పార్టీ ఎదుగుదలకు మరింత సమిష్టిగా కష్టపడి పార్టీని బలోపేతం చేయాలని మేరీ సోలమన్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ మహిళామోర్చా కార్యవర్గ సమావేశం డివిజన్ మహిళామోర్చా అధ్యక్షురాలు హల్లాలే ఉమా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మహిళామోర్చా ప్రధానకార్యదర్శి మేరీ సోలమన్ పాల్గొని పార్టీ ఎదుగుదలకై మహిళలు ముందుంజలో ఉండాలని స్థానికంగా ఉన్న దాక్సా గ్రూప్ మహిళలను పార్టీలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని మహిళలపై చిన్న పిల్లలపై రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలు దాడులను గుర్తించి పోరాడాలని పిల్లల పెంపకంపై అవగాహన తమ ఇంటినుంచే ప్రారంభించాలని సూచించారు.పుట్టినరోజు వేడుకలని పబ్బు కల్చర్ కి అలవాటు పడుతున్న యువతను అడ్డుకునే ప్రయత్నం తల్లిదండ్రులే చేయాలని కోరారు. సమాజంలో ఉన్న పరిస్థితులు పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలని దేశభక్తులుగా తమ పిల్లలను తీర్చిదిద్దే అవసరం నేటి సమాజంలో పిల్లలకు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు.తమ తమ పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి మల్లేష్ యాదవ్ మోండ్ర కొమురయ్య నాగమణి సాబాధ విజయ్ కుమార్ సాయియాదవ్ కాంచన జోషి సరితా రెడ్డి సీమా రేఖ శర్మ హేమ తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.